# భవిష్యశాస్త్రం - భవిష్యవాదం



## ౨. భవిష్యశాస్త్రం - భవిష్యవాదం

**భ**విష్యత్తును సూచించే శాస్త్రం భవిష్యశాస్త్రం (Futurology)*. దీనిలో శాస్త్రీయ ధోరణి, దృక్పథం, మూల్యాంకనలుండడంవల్ల దీనిని శాస్త్రమని అంటున్నాం. మరింత నిర్దిష్టంగా చెప్పాలంటే వైజ్ఞానిక, సామాజిక, మానవీయ, ప్రాయోగికశాస్త్రాలలో ఆధునిక పరిశోధకుడు ఉపయోగించే అన్ని రకాల పద్ధతులు దీనిలో ఉన్నాయి. సామాజిక శాస్త్రాలు, మానవీయ శాస్త్రాలలో తులనాత్మక, విశ్లేషణాత్మక, సర్వేక్షణ, ప్రశ్నావళి పద్ధతులను ఈనాడు బాగా ఉపయోగిస్తున్నారు. అయితే వివిధ రంగాలలో కొత్త విజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఇటీవలి కాలంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చిన పద్ధతి సమగ్ర విద్యా విషయిక పరిశోధన పద్ధతలు (Trans-disciplinary). చాలా కొద్దిమందికే ఈ పద్ధతి తెలుసు. బహువిద్యా విషయిక పరిశోధన పద్ధతులు (Multi-disciplinary methodology) గురించి, అంతర విద్యావిషయిక పరిశోధన పద్ధతి (Inter-disciplinary methodology) గురించి మనం విన్నాం. కాని పరిశోధనలో ట్రాన్స్‌డిసిప్లినరీ దృక్పథాలను గురించి వినలేదు. పరిశోధకుడికి ఈనాడు అన్ని విద్యావిభాగాల (disciplines) కు సంబంధించిన జ్ఞానం ఉండాలి. ముఖ్యమైన ఏ విద్యావిభాగాన్ని గురించి అయినా తప్పనిసరిగా తెలుసుకొని ఉండాలి. మానవీయ శాస్త్రాలలో పరిశోధన చేసే పరిశోధకుడికి ఈనాటి దైనందిన జీవితంలో అతివేగంగా చోటుచేసికొంటున్న వైజ్ఞానిక శాస్త్ర విషయాలు తెలిసి ఉండాలి. తెలియకుండా ఉండటానికి వీలులేదు. అదేవిధంగా నేను చదివిన విషయమే శాస్త్రీయమైనది, కనుక కళలను గురించి, మానవీయ శాస్త్రాలను గురించి, శాస్త్రేతరమైన సాంస్కృతిక విషయాలను గురించి తెలుసుకోనవసరం లేదని ఎవ్వరూ అనుకోరాదు. శాస్త్రాలు, శాస్త్రేతర

విషయాలలోను చాలా సాధారణంగా కనిపించే అంశం పరిణామక్రమం (evolution)[1]. పరిణామ క్రమాన్ని శాస్త్రీయ భావనగా, ఎదుగుదలను, ప్రగతిని పరిణామశీల ఆదర్శంగా భావించే పరిశోధకుడు దీనిని నిర్లక్ష్యం చెయ్యడానికి వీలులేదు. అందువలన పరిశోధకుల కోసం ఈ కొత్త పరిశోధన పద్ధతి అవసరం. ఇది ట్రాన్స్ డిసిప్లినరీ మెథడాలజీ (trans-disciplinary methodology). దీనిలో అన్ని రకాల పరిశోధన పద్ధతులు ఉంటాయి. వాటికన్న ముందుకు వెళ్ళి సృజనాత్మకత కలిగిన, దార్శనికుడైన పరిశోధకునికి లేదా పరిశీలకునికి అతిముఖ్యమైనదైన కొత్తజాగరూక దృక్పథాన్ని ఇది అందిస్తుంది. అంతకుముందు ఉన్న మిగిలిన దృక్పథాలనన్నిటినీ అధిగమించి వెళ్ళే ఈ పద్ధతి అత్యంత విలువైనది. ఇటీవలి కాలంలోనే మొదలైంది. వాస్తవానికి ట్రాన్స్ డిసిప్లినరీ పద్ధతికి నియమ నిబంధనలేమీ లేవు. షరతులూ లేవు. ఈ కారణంగా అన్ని విషయాలకు సంబంధించిన భవిష్యవాద, పరిణామక్రమ ధోరణులను అధ్యయనం చెయ్యడానికి ఈ పద్ధతి త్వరితంగా వ్యాపిస్తోంది. ఇవి లేకుండా జరిగే అన్ని పరిశోధనలూ గతంలో జరిగిన పరిశోధనలే అవుతాయి. వర్తమాన మూలరేఖలను భవిష్యత్తులోనికి తీసుకొని వెళ్ళేవే భవిష్యత్తు పరిశోధనలు. ఆధునిక పరిశోధన ముఖ్యలక్ష్యం భవిష్యత్తును గురించి ఇంకా, ఇంకా తెలుసుకొనడమే. ఇది లేకుండా మన జ్ఞానానికి, జీవితానికి ప్రత్యక్ష సంబంధం ఉండదు. ఇటువంటి జ్ఞానం పరిశోధకుడికిగాని, రచయితకుగాని అర్థరహితంగా ఉంటుంది. ఈనాడు భాషలకు, శాస్త్రీయ పరిశోధనలకు సంబంధించి రచనలు చేసే వారందరూ ప్రగతి శాస్త్రాన్ని, మనిషి భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొంటున్నారు. మిగిలిన విషయాలన్నిటికన్న అతడి సంక్షేమమే అతి ముఖ్యమని భావించడమే దీనికి కారణం. ఇందువలనే మన అధ్యయనాలన్నీ మనిషి ప్రకృతి, అతడి పరిణామక్రమం, అతడి భవిష్యత్తు చుట్టూ తిరుగుతుంటాయి.

1. *Sri Aurobindo, Evolution, Sri Aurobindo Ashram, Pondicherry, 1989, P.5*



వీటన్నిటినీ మానవ సంక్షేమ భావనలో కలపవచ్చు. ట్రాన్స్ డిసిప్లినరీ పద్ధతికి కొన్ని ముఖ్య లక్షణాలున్నాయి.* వ్యక్తికీ, వ్యక్తికీ దృక్పథాలలో ఉండే తేడాను బట్టి భిన్నంగా కనిపించినా, దీనికి అవసరమైన లక్షణాలను నియంత్రించే మౌలికాంశాలు అన్నీ ఒకే విధంగా ఉంటాయి. ఉదాహరణకు ట్రాన్స్‌డిసిప్లినరీ పద్ధతి ఇటీవల వచ్చింది. అనువర్తనం (application) లోను, సమ్మతిలోను ఇది సార్వత్రికమైనదే. ఇది అన్ని రకాలుగా మనిషిని కేంద్రితం చేసికొని ఉంటుంది. దీని ఉద్దేశ్యం ప్రయోజనాత్మకమైంది. అదేవిధంగా ఈ పద్ధతి విలువలపై ఆధారితం. మూల్యాంకనకు అవకాశం ఉంటుంది. ఈ కారణంగా ఇది విలువలను అన్ని రకాలుగా మూల్యాంకన చేయడానికి కేంద్రితమై ఉంటుంది. అంతేకాకుండా ఈ ట్రాన్స్‌డిసిప్లినరీ పద్ధతి పరిశోధకుడికి, పాఠకులకి ఎంతో స్వాతంత్ర్యా న్నిస్తుంది. దీనిలో ఉండే సరళత్వమే దీనికి కారణం. ఇతర పద్ధతులతో పోలిస్తే, అంతగా సమాచారమందించలేని వాటి నుంచి ఈ పద్ధతి జవసత్వాలను పొందుతుంది. మానవ జాతి ప్రగతిని వేగవంతం చేసే దిశలోనే ఈ పద్ధతి ప్రధానంగా కొనసాగుతుంది. ఈ పద్ధతిలోని ముఖ్యమైన అంశాలలో విశ్వమంతటిలో, సృష్టి అంతటిలో దేవుని తరువాత మనిషే అనేది ఒకటి. అనంత సముద్ర జలాలవలె మనిషికి కూడా ఎన్నో శక్తి సామర్థ్యాలు న్నాయి. అవి ఎన్నటికీ తరగవు.

ఈ గుణాలే కాకుండా, ట్రాన్స్‌డిసిప్లినరీ పద్ధతిలో లెక్కించలేనన్ని లక్షణాలున్నాయి. వీటిలో వర్తమానంపట్ల విశ్వాసం, భవిష్యత్తుపై ఆశ ముఖ్యమైనవి. గతచరిత్రపై మాత్రమే ఈ పద్ధతి ఎన్నడూ ఆధారపడదు. దీని ప్రకారం చారిత్రక ప్రక్రియలన్నీ నిరంతరం గతం నుంచి వర్తమానానికి మారుతూ ఉంటాయి కనుక చరిత్ర పునరావృతం కాదు. మనం వర్తమానం నుంచి భవిష్యత్తుకు బలం కల్పించాలని చూస్తాం. ఇది ఆవృత్త ప్రక్రియ. కాని ఈ వృత్తం ఎప్పుడూ సంపూర్ణం కాదు. ఎందుచేతనంటే నిరంతరం ప్రవహించే,

పెరుగుతూ పోయే చైతన్యం పట్ల మనిషికి అనంతమైన నమ్మకం ఉండే అవకాశముండడమే దీనికి కారణం. సంక్షిప్తంగా, మనిషి, చైతన్యం, ప్రగతులకు ప్రాముఖ్యమివ్వడమే ఈ పద్ధతిలోని ముఖ్య లక్షణం. ఆధునిక రచయితలు, కవులు, పత్రికా రచయితలు, చరిత్రకారులు చాలామందికి ప్రకృతిలోని ఈ లోతైన అంశాలను గురించి తెలియదు. ఆధునిక కాలంలో మితిలేని చారిత్రక పునాదుల కారణంగా సమాచార విజ్ఞానం అత్యంత వేగంగా పెరిగింది. కాని చారిత్రక దృక్పథంతో ఆలోచించి రూపొందించిన అంశాలను వేటినీ ఎదుగుతున్న మానవ చైతన్యంతో సంబంధించి ఉన్న భావనాత్మక విజ్ఞానం ఆమోదించదు. సంపూర్ణ ఫలితాలను కావాలనుకొనే ఆధునిక పరిశోధకుడికి ఏ ఒక్క పద్ధతీ విశ్వసనీయంగా కనిపించదు.[1] పాక్షికమైన ఒక్క విషయానికే సంబంధించిన పరిశోధనలు మనను చీకటి త్రోవకు తీసుకెళతాయి. సాంప్రదాయికంగా కనుగొన్న అంశాలకు వర్తమాన మానవునితోను, అతని పరిసరాలతోనూ సంబంధం లేనట్లయితే ఆధునిక రచయిత వాటిని ఎన్నడూ అంగీకరించడు. వాటితో సంతృప్తి పడడు. అటువంటి పరిశోధకులు చాలా అరుదుగా ఉంటారు. ఇటీవలి కాలంలో ప్రతిశాఖలోనూ కొందరు యువ మేధావులు పాశ్చాత్య రచయితల భవిష్యవాద సాహిత్యాన్ని చదవాలని ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి ఈ దిశలో వారి పరిశోధనలలో ప్రయత్నాలు చేశారు. కాని అవి అంత అంగీకరించదగినవిగా లేవు. భవిష్యవాదం మన భారతీయ సంప్రదాయ సాహిత్యమైన పురాణాల వంటి వాటి నుంచే పుట్టిందని వీరికి తెలియకపోవడమే దీనికి కారణం. ఈ సందర్భంలో చెప్పవలసిన అంశం కవి యోగి అయిన శ్రీ అరవిందుల ప్రతి గ్రంథంలో భవిష్యదర్శనాలు, లక్ష్యాలు ఉంటాయి.* ఇది భవిష్య మానవుడు (Future man) లేదా ఉత్తమ మానవుడు అని ఆయన చెప్పిన ప్రసిద్ధ భావనకు నూతన కోణాన్ని అందించింది. దాదాపు ఒక దశాబ్ద కాలం

1. *Encyclopaedia, The Basic Every Day, Newyork, Rondom House, 1954*



ఇది ఇండియాలోనే కాక మిగిలిన దేశాల్లో కూడా ముఖ్యంగా ఫ్రాన్సులో మూల భావనగా ఉండిపోయింది. కాని నేడు మనం మైక్రోబయాలజీ, జెనెటిక్ – ఇంజినీరింగ్, పారా–సైకాలజీ, ఆధునిక విశ్వ నిర్మాణ శాస్త్రాలలో విశ్వం గురించిన శాస్త్రీయ మూలాలు ఎన్నిటినో చూస్తున్నాం. ఈ కారణాలన్నిటి వలన మనం ఈనాడు కొత్త విజ్ఞానం ముంగిటిలో ఉన్నాం. చారిత్రక, పరిమాణాత్మక జ్ఞానం కన్న గుణాత్మక జ్ఞానమే అత్యంత ముఖ్యం. సంప్రదాయ పండితునికన్న సృజనాత్మకత ఉన్న మేధావి ఈనాడు ఎక్కువ ఉపయోగపడతాడు. ప్రాచీన సాహిత్యమే నిజమైన పునాది అయినా ఆ గ్రంథాలు ప్రపంచ గ్రంథాలయాల్లో ప్రదర్శనీయాలుగా ఉండిపోయాయి. గుప్తంగా ఉన్న ఈ జ్ఞానాన్ని ఉపయోగించి మధ్యవర్తిగా ఉండి, ఈనాటి సమస్యలకు, పరిస్థితులకు దానిని ఎవ్వరూ అనువర్తింపజేయలేకపోయారు. దీనికి రెండింటిలో జ్ఞానం కలిగి ఉండాలి. గతాన్ని గురించిన జ్ఞానం, ప్రస్తుతం జరుగుతున్న విషయాల జ్ఞానం రెండూ అవసరం. ఇలా జరగకపోతే మనిషి మినియేచర్ లైబ్రరీగా మారతాడు. ప్రాచీన కావ్యాలు పరామర్శ గ్రంథాలుగా మాత్రమే మిగులుతాయి.

అందువల్ల సమకాలీన సాహిత్యంలో క్రీ.శ. 2000, క్రీ.శ. 2010 విజ్ఞానం అనే కొత్త కోణాన్ని మనం చూస్తున్నాం. మనిషి తన శాస్త్రీయ దృక్పథాన్ని మరింత పెంచుకొనడానికి సహాయపడే తక్షణ భవిష్యత్తులని వీటిని మనం అంటాం; నేల మీద పాకడానికి బదులుగా, సముద్రాలపై నుంచి ఎగరడం నేర్చుకొన్నాడు. కవిత్వంతో సహా సాహిత్యంలోని అన్ని ప్రక్రియలలోను ముఖ్యమైన లక్షణమిదే. ఈ ప్రత్యేక లక్షణాలవల్లే భాషా సాహిత్యాన్ని ప్రత్యేకంగా వర్ణించడం జరుగుతుంది. అయితే భాషా సాహిత్యాలకు, ప్రాచీన భాషలైన సంస్కృతం, జర్మను భాషల సాహిత్యాలకు మధ్య గల తేడా స్పష్టంగా కనిపిస్తుంది. అంతర్జాతీయ భాషలుగా ఫ్రెంచి, ఇంగ్లీషు ఇతర సాహిత్యాల నుంచి ఎన్నో

మంచి విషయాలను స్వీకరించాయి. అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషుకు కవిత్వ ప్రతీకలు, రూపకాలు, ఉపమలు, అతిశయోక్తులు, అలంకారాలను గ్రహించే సామర్థ్యం అధికంగా ఉంది. మానవ శీలం, కరుణం వంటి ముఖ్య లక్షణాలను గ్రహించి, ఈ లక్షణాలనే కాక మరెన్నో అసంఖ్యాకమైన ప్రత్యేక లక్షణాలను ఆంగ్ల భాష స్వాయత్తం చేసికొంది. సర్వతోముఖ జ్ఞానం, విశ్వజనీనత్వాలతో పాటుగా ఇది సాహిత్యానికి, కవిత్వానికి తగినంత స్థానాన్ని ఇచ్చింది. ప్రపంచదేశాలన్నీ మాట్లాడే భాష కనుక మనుగడలో భాగంగా సరళత్వం, సర్దుబాటు గుణాలను అలవరచుకొంది. ఇటీవల ఆంగ్లభాష భవిష్యవాద అధ్యయనరంగంలో ఎంతో ఉత్సుకత, కుతూహాలంతో అడుగుపెట్టింది.* వివిధ ప్రాంతాల్లో నివసించే గొప్ప రచయితలు భవిష్యవాదంపైన, భవిష్యవాద ధోరణులపైన చాలా పుస్తకాలు రాశారు. సమకాలీన సాహిత్యం ముఖ్యంగా వ్యాసం, కవిత్వం, వచన కవిత్వం మొదలైనవి ఆధునిక ఆలోచనలపై ఆధిపత్యం చూపాయి. ఇది ఒక నిరంతర ప్రక్రియ అయింది.[1] సైన్సు నవలలు, గొప్ప శాస్త్రవేత్తలు, మేధావులు కూడా దీనికి అతీతులు కారు. మిగిలిన భాషలు అన్నీ కూడా ఆల్విన్ టాఫ్లర్ (Alvin Toffler), ఫ్రెడ్ పోలాక్ (Fred Polak), మార్గరెట్ మెడ్ (Margaret Mead) ల మార్గంలో భవిష్యవాద ఆలోచనలను ఆదానం చేసుకొనడం లేదా అనుకరించడం లేదా స్వయంగా కలిగి ఉండడం జరిగింది.

ప్రాచీనకాలంలో భారతీయ సాహిత్యంలో భారతం, రామాయణాది కావ్యాలలో, పురాణాలలో భవిష్యద్దర్శనం కనిపిస్తుంది. ఆధునిక కాలంలో శ్రీ అరవిందులు సంపుటాల కొద్దీ రచనలను చేశారు. వీటిలో భవిష్యవాద, సృజనాత్మక భావాలున్నాయి. అన్ని భాషలు ఇటీవల ఇంగ్లీషు, మిగిలిన విదేశీ

*1. G.N. Reddy, The Influence of English on Telugu Literature, 1988. P. 75*



భాషలతో పరస్పరం కలుస్తూ, వాటి భవిష్యవాద స్వభావంలోని ధోరణులను అనుకరిస్తున్నాయి. ఈనాడు తెలుగు భాషలో ఒక విచిత్రమైన పరిస్థితి ఉంది. కావ్య సంప్రదాయం గాఢంగా పాతుకొని పోయిన తెలుగులో నేడు శాస్త్రీయమైన ఆలోచనలు, భవిష్యవాద ధోరణులు కనిపిస్తున్నాయి. ఇదే కాకుండా తెలుగు సాహిత్యం మానవతావాద భావాలను, మనిషిని కేంద్రంగా చేసుకొన్న తాత్త్వికతను, మానవాళి ప్రపంచీకరణను స్వాయత్తం చేసికొంది. అయితే ఇది వెళుతున్న వేగం అంత శ్లాఘనీయంగా లేదు. దీనికి చాలా కారణాలు వుండవచ్చు. ఈ భాషా రచయితలు ఇతర ధోరణులను గురించి తెలిసికొన్నా, గతాన్ని పట్టుకొని వేలాడుతూ, కావ్య సంప్రదాయం పట్ల గౌరవాన్ని కలిగి ఉన్నారు. అందువల్ల ప్రాచీన కావ్య సంప్రదాయాన్ని, సాంకేతిక విజ్ఞానాన్ని, భవిష్యవాదాన్ని కలపడం వారికి సాధ్యం కావడం లేదు. సమగ్రమైన తాత్త్వికత అన్ని రకాలుగాను భవిష్యవాదంతో సంబంధించి ఉందనే గుర్తింపును పొందుతుంది. మరో రకంగా సమగ్రతావాదం / పరిపూర్ణతావాదం అనేది ఏదో ఒక రూపంలో కనిపించే భవిష్యవాదమే. *

కాలం, పరిస్థితులు, సందర్భం మొదలగునవి సమయాన్ని బట్టి మారుతూనే ఉంటాయి కనుక భవిష్య కవిత్వ ఇతివృత్తాన్ని ఊహించడం కష్టం. అయితే ఒకపద్ధతి ప్రకారం ఈ దిశగా ప్రయత్నం జరిపితే ఇది అసాధ్యమేమీ కాదు. ఈనాడు విజ్ఞానం ఎంతగానో పెరిగింది. మనిషి జాగృతి కూడా విపరీతంగా పెరిగింది. శాస్త్రీయ, శాస్త్రీయేతరమైన అన్ని విద్యావిభాగాలకు సంబంధించిన అన్ని దృక్పథాలను కేంద్రాభిముఖం చేసే కొన్ని ధోరణులు మనం రూపొందించవచ్చు. వాటినన్నిటనీ కలిపి భవిష్యత్తును నిరంతరం పరిశోధించవచ్చు. నిజానికి అన్ని విజ్ఞాన విషయాలు తమలోని తపన ద్వారా తమకు తెలియని భవిష్యత్తుకు ప్రయాణిస్తాయి.

జ్ఞాన సంబంధమైన ప్రతి శాఖ కూడా ఇటీవల భవిష్య భావనలో ప్రవేశించింది. విజ్ఞానం పెరిగిందనడమే, వర్తమానం నుంచి భవిష్యత్తుకు జరిగే ఎదుగుదలను సూచిస్తుంది. ఇది నిరంతర ప్రక్రియ. పరస్పర సంబంధం వున్న ఆలోచనలు, పరస్పర సంబంధంతో జరిగే సంఘటనలు, ఒకదానికొకటి సంబంధం ఉండి జరిగే గొలుసు సంఘటనలు, సాధారణంగా ఒక ప్రత్యేక ప్రక్రియ ద్వారా భవిష్య పరిస్థితులకు దారితీస్తాయి. ఎందుచేతనంటే విజ్ఞానం పెరుగుదలతోపాటుగా మనిషి చైతన్యం కూడా విశేషంగా పెరుగుతోంది. ఈ కారణంగానే ఈ రకమైన జ్ఞానాన్ని నూతన జ్ఞానం అని అంటున్నాం.[1] నూతన జ్ఞానానికి దాని పరిధి, స్వభావాలను బట్టి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. మొదటిది – ఇది ఇంటర్ డిసిప్లినరీ, మల్టి డిసిప్లినరీ, చివరికి ట్రాన్స్ డిసిప్లినరీ అవగాహనను సూచిస్తుంది. రెండోది – నూతన జ్ఞానాన్ని పాత దృక్పథాలతో పోల్చి చూసినపుడు విద్యావిషయకమైన లక్ష్యాల విషయంలో ఇది స్వయం ప్రకాశితం. మూడోది – ఈనాటి విజ్ఞాన చరిత్ర మానవ అవసరాలు, కార్యాలు, చైతన్యాల విజ్ఞానపు పెరుగుదల దృష్ట్యా చూస్తే అంత ముఖ్యమైంది కాదు. చివరగా వెంటనే సమయానికి పనికి వచ్చేది అయిన ఈ జ్ఞానం సాధారణంగా మనకు తెలియని సుదూర లక్ష్యాలకు సంబంధించిన జ్ఞానం కన్న ముఖ్యమైంది. ఈ సందర్భంలో భవిష్యవాద శాస్త్ర ఆవశ్యకత తప్పనిసరి అయింది.* ఈ రంగంలోని కొత్త మేధావులు నూతన జ్ఞానాన్ని పొందటానికి, దీనిని సంపూర్ణంగా, సమగ్రంగా పొందటానికి వివిధ పద్ధతులను సూచించారు. ఈ భవిష్యవాద ధోరణులు శాస్త్రీయ – శాస్త్రీయేతరమైన వివిధ రంగాలకు వ్యాపించాయి. ఈ అన్వేషణ ముఖ్య లక్షణం అంతర్బోధాత్మక దృక్పథం, చేతనాత్మకమైన అవగాహన. ఏ భాషలోని సాహిత్యము, కవిత్వాలైనా సరే ఈ నూతన ధోరణులు లేకుండా లేవు. దీని ఫలితంగా స్వల్పకాలంలోనే పాఠకులు, కొత్త చైతన్యం ద్వారా లభించే

*1. Reddy, V.N.K. Essentialism, Bharatiya Vidya Prakasham, New Delhi 1990.*



జ్ఞానం కావాలనుకొనే వారు సులభంగానే సంపూర్ణత్వాన్ని గ్రహించగలరు. నిరంతరం ఒక ప్రత్యేకమైన విషయం గురించి ఒక దిశలోనే ఆలోచించే విధానం వేగంగా తగ్గిపోయింది. ఇంటర్ డిసిప్లినరీ పద్ధతిలోని నూతన జ్ఞానాన్ని సులభంగాను, ఇష్టపూర్వకంగాను మనిషి తెలుసుకొంటు న్నాడు.[1]

చారిత్రకంగా చూస్తే సంప్రదాయ, నవ్య సంప్రదాయ, ఆధునిక, సమకాలీన కవిత్వంలోను, భాషలలో, వివరణల్లో ఇతివృత్తాల్లో ఇటీవలి స్థాయిలలోను మనకు ఎన్నో తేడాలు కనిపిస్తాయి. కవిత్వాన్ని సృజనాత్మక ప్రక్రియగా భావిస్తే ఇది ఒక తరం నుంచి ఇంకో తరానికి, ఒక యుగం నుంచి మరో యుగానికి స్థిరమైన పద్ధతిలో ప్రవహిస్తుంది. అయితే ప్రతి విషయమూ సహజమైన జాగృతి, మనిషి చైతన్యం ఆవిష్కరింపబడడం, అతడి భవిష్యత్తులపై ఆధారపడి ఉంటుంది. భవిష్యత్తు అంటే విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక శాస్త్రం, సృజనాత్మక రచన, కవిత్వం, విద్య మొదలైన అన్నిటికీ సంబంధించిన భవిష్యత్తు.

మహాకవులకు సహజమైన కవిత్వోద్వేగాలు ఆధ్యాత్మిక దర్శనాలుగా రూపొందుతాయి. శ్రీ అరవిందులు కింది విధంగా వర్గీకరించారు: సామాన్య కవులు (Lesser Poets), గొప్ప కవులు (Greater Poets) మహాకవులు (Greatest Poets).

*1. Sri Aurobindo, The Future Poetry, Essence of Poetry, 1985., P. 10.*

# సిద్ధాంతాలు

సాధారణంగా మనం కవులను సహజ కవులు, ప్రగతి శీల కవులు, ఉద్వేగపూరిత కవులు – (సందర్భాన్ని బట్టి వీరికి ప్రేరణ కలుగుతుంది) అని వర్గీకరిస్తాం. భవిష్యత్తును దర్శించగల కవులుండడం అసాధారణమేమీ కాదు. వీరిని కవి యోగుల తర్వాత వారిగా గుర్తిస్తాం. కవి యోగులు కూడా భవిష్యత్తును గురించి సూచించగలరు. భవిష్యత్తును దర్శించగలరు. అయితే వ్యక్తిగత అనుభవాల నుంచి పుట్టిన చారిత్రక జీవిత పరిస్థితులను, సాధారణ పరిస్థితులను అవగాహన చేసుకొనగలిగే ప్రజ్ఞ ఉన్న భవిష్యవాద కవులు భవిష్యత్తును గురించి జోస్యం చెప్పగలరు. భవిష్యత్తులో జరగబోయే అంశాలను సూచించ గలరు. అయితే ఈ కవులలో సాధారణంగా కనిపించే లక్షణాలని రచయితలు చెప్పేవి – మానవతావాదం, ఇతరులపై శ్రద్ధ, మృదువైన భావాలు, త్యాగం, దేశభక్తి, ఆధ్యాత్మికత వైపు మొగ్గుచూపడం, ఉన్నతస్థితికి సంబంధించిన వాస్తవాలను తెలుసుకొనగలిగే వ్యక్తిగత అనుభవాలు మొదలైనవి. చాలామంది కవులు ఉపరితల చైతన్యంతోనే ఆగిపోకుండా అంతరాత్మ లోతులలోనికి కూడా ప్రయాణిస్తారు.* తిరుగుబాటు అభివ్యక్తులను ప్రగతిశీల మార్గాలుగా పరిగణించకూడదు. తనకు తెలిసిన దాని నుంచి తెలియనిదాని వైపుకు ప్రయాణించే నిజమైన ప్రగతి అంతరాత్మలో కనిపించాలి.

కవిత్వంలో ముఖ్యంగా తెలుగు కవిత్వంలో పరిస్థితి ఇందుకు ఎంతమాత్రం భిన్నంగా లేదు. కవులను కచ్చితంగా విభజించి సామాన్య కవులు, గొప్పకవులు అని మనం చెప్పడం భావ్యం కాదు. సృజనాత్మక ప్రక్రియ సుదీర్ఘమైన చైతన్య స్రవంతి.[1] ఇది చైతన్యంలోని వివిధ స్థాయిలలోనికి మనిషి వెళ్ళేలా చేస్తుంది. కవి ఒకసారి ప్రకృతితో తాదాత్మ్యాన్ని అనుభవిస్తాడు. మరోసారి మానవతా

1. *Sri Aurobindo, The Future Poetry, Sri Aurobindo Ashram Trust, Pondicherry, 1985, P.250*



దృక్పథంతో స్పందిస్తాడు. అదే కవి మరికొన్ని సందర్భాల్లో భవిష్య సంఘటనలను దర్శించగలడు. ఈ పరిస్థితులన్నిటిలోనూ ఒకే కవి సృజనాత్మక ప్రక్రియలోని వివిధ స్థాయిలను అనుభవిస్తాడు. అందువల్ల ప్రకృతి కవిత్వం రాసే కవి, ప్రకృతిలోని దివ్యత్వాన్ని కూడా ఇతివృత్తంగా గ్రహించి కవిత్వం రాయవచ్చు. ఇదే కవికి మళ్ళీ ఉన్నత చైతన్యం కూడా కొన్నిసార్లు కలుగవచ్చు. అందువల్ల సామాన్య కవులు, గొప్ప కవులు అని వర్గీకరించడం కష్టం. అయితే కాలక్రమంలో అభివ్యక్తులను, రచనలను పరిశీలించి సామాన్య, గొప్ప కవులనే విభాగాలు చేయవచ్చు. వ్యాసుడు, వాల్మీకి మహాకవులని చెప్పదగ్గవారు. వారు తాము జీవించిన యుగాన్ని పరివర్తింపజేశారు.

ఇటీవల కొంతకాలం కిందట ఆధునిక వాదం, ప్రగతిశీల వాదాల మధ్య గుర్తించదగిన తేడా వచ్చింది. అధునిక వాదం శాస్త్రీయమైన, సాంకేతికమైన ధోరణులను ప్రతిబింబి స్తుంది. ప్రగతిశీలవాదం పరోక్షంగా విప్లవాన్ని, ప్రతివిప్లవాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రతిచర్య వాదానికి, ప్రగతిశీల లేదా ప్రత్యక్షైక వాదానికి తేడా ఉంది. అన్ని ప్రతి చర్యలు చేతనలోనో, సుప్తచేతనలోనో పుట్టిన ఆశాభంగాల నుంచే ఉద్భవిస్తాయి. మనిషిలో సహజంగా ఉండే లక్షణాలకు ఏ కవీ అతీతుడు కాడు. ప్రతి కవికీ మానవత్వం ఉంటుంది. జాలి దయ ఉంటాయి. సమాజంలో ఒక కవి పాత్రను ఇదే అని స్పష్టంగా చెప్పడం కష్టం. అది వ్యక్తిగతమైన ఆలోచనతో మొదలై, ప్రపంచవ్యాప్తమైన అభివ్యక్తితో ముగుస్తుంది. సామాజిక మార్పు, దయ, జాలి, దైవభక్తి, వ్యక్తిగతమైన భక్తిశ్రద్ధలు, సమాజం పట్ల అంకితభావం, దేశభక్తి భావన, జాతీయతా భావం మొదలగు వాటిని ఎందరో కవులు వ్యక్తం చేశారు. కవిత్వం శక్తివంతమైన భావాల ప్రవాహం అనుకొంటే, కవులు తమను తాము పలురకాలుగా వ్యక్తం చేస్తారు. కవి నిర్వహించవలసిన మొదటి పాత్ర సామాజిక మార్పుకు, వ్యక్తిగత పరివర్తనకు సంబంధించినది.

రెండోది క్లిష్టమైన సంఘటనలను, పరిస్థితులను తట్టుకొని ఎలా నిలబడగలిగాడో కవి తన కవిత్వంలో అభివ్యక్తీకరిస్తాడు.

మూడోది నిర్భయస్థులైన కవులు తమ వ్యవస్థలను, ప్రభుత్వాలను మార్చుకొనడానికి హింసాయుత చర్యలను తమ కవిత్వంలో సూచిస్తారు. మనం ఎల్లప్పుడూ జనం పక్షం వహిస్తాం. అందరిలోనూ తానూ ఒకడనే భావం, సామూహిక మనస్తత్వం కవిని కదిలించి, అతడి రచనకు ప్రజాసంక్షేమమే కేంద్ర భావనగా ఉంటుంది. అయితే రాజకీయ ఇతివృత్తాలను తీసుకొని రాసే కవులు, ప్రజాసంక్షేమం గురించి రాసే కవులు ఇద్దరినీ విడివిడిగా చూడవలసి ఉంటుంది. ఏ సందర్భంలోనూ ప్రతిచర్యావాదం, హింస, సంఘర్షణ శాశ్వతమైన ఇతివృత్తాలుగా ఉండకూడదు. అవి ఒక సందర్భానికి మాత్రమే పరిమితం. కాలపరిమితి కలిగినవి. కవి సంస్కర్తగా కూడా ఉండాలి. వరకట్నం, అస్పృశ్యత, ఫ్యూడల్ ఆధిపత్యం, పెట్టుబడిదారీ విధానం, ధనికులు పేదలతో అమానవీయంగా ప్రవర్తించడం వంటి సాంఘిక దురాచారాలను ఖండిస్తూ రచనలు జేయాలి. ఇటువంటి ఇతివృత్తాలు కవుల సంస్కరణ దృక్పథాలను ప్రభావితం చేస్తాయి. శ్రీ అరవిందుల ప్రకారం మొదటి శ్రేణి కవులు సార్వత్రికంగా ఉన్న సమస్యల పైన దృష్టి నిలుపుతారు. మానవుల ఐక్యత, దివ్యత్వం, మానవులంతా ఒక్కటే అనడం, మనిషిని కేంద్రంగా చేసుకొని పుట్టే నమ్మకాలు, తాత్త్వికత మొదలైనవి సామాన్య ఇతివృత్తాలు. ఐక్యతా భావనలు కాకుండా, ఆధ్యాత్మిక ఆదర్శాలు, ఈ ప్రక్రియలో భాగంగా మానవ చైతన్యం ఉన్నత స్థితిని చేరడం వంటి వాటికి ఈ కవులు ప్రాధాన్యం ఇస్తారు. అన్ని విభాగాలను, తేడాలను అన్ని స్థాయిలలోను రూపుమాపాలని వారు భావిస్తారు. భవిష్యకవి సంస్కర్తకన్న తక్కువ కాదు. అతడు మనిషికున్న వర్తమాన ధోరణులను ఆశలను వస్తువుగా తీసుకొని,



ఇచ్ఛాపూర్వకంగాను, ప్రణాళికతోను వచ్చే మార్పులకు అనుగుణంగా అతడిని మెరుగైన లక్ష్యాలవైపు నడిపిస్తాడు. వ్యక్తి, సమాజం ఇద్దరూ ఒకరికొకరు సంబంధించి ఉండేవారే. వాస్తవానికి ఇద్దరూ కలిసి ఒకే వాస్తవంగా చూడబడతారు. అందువల్లే, మనం భవిష్యకవిని, కవిత్వాన్ని గురించి రాసే భవిష్య రచయితల నుంచి వేరు చేసి చూస్తున్నాం. భవిష్యవాద ధోరణితో ఆలోచించే సమకాలీన కవులకన్న భవిష్యకవులు పూర్తిగా భిన్నమైనవారు. భవిష్యకవి ఎల్లవేళలా ఆదర్శవాది. వర్తమాన కవి దీనిని అధిగమించలేడు కాని నిరంతరం గమ్యాన్ని చేరాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. ప్లాటో చెప్పినట్లుగా మనం భవిష్య దర్శనాలవైపు పురోగమిస్తూ ఉంటాం. అవి మన నుంచి ఎన్నడూ మళ్ళిపోవు. పెరుగుతున్న జాగృతి, స్పష్టమైన జ్ఞానం వల్ల ఇలా జరుగుతుంటుంది. శ్రీ అరవిందుల ప్రకారం చేతన, పరివర్తన, జ్ఞానం అనేవి భవిష్య మానవుని రూపుదిద్దడంలో సమర్థవంతమైన పాత్రని పోషిస్తాయి. *

భవిష్యత్తును గురించి ఎందరో మాట్లాడారు. యోగులు, ప్రవక్తలు, తత్త్వవేత్తలు, కవులు, రచయితలు సృజనాత్మక కళాకారులు, గాయకులు మొదలైన వారందరూ తమ తమ మాధ్యమాల ద్వారా భవిష్యత్తును దర్శించడానికి ప్రయత్నించారు. శతాబ్దాలుగా ప్రవక్తలు తాము దర్శించిన భవిష్య సంఘటనలను గురించి చెప్పి మానవాళిని ఘోరవిపత్తులనుంచి తప్పించే ప్రయత్నం చేశారు. అదేవిధంగా యోగులు కూడా తమ భవిష్యద్దర్శన శక్తి ద్వారా భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను చూడగలిగారు. జన్మసిద్ధ కవి హృదయం గల మహాకవులు కొందరు భవిష్యత్తును దర్శించగలగడానికే ఉద్దేశింపబడ్డారు.[1] అందువలనే వారిని భవిష్య కవులు అన్నారు. లలితకళలలో రాణించిన ప్రముఖ

1. *Daedalus, Volume 96, No.3, The American Academy of Arts and Science, 1967, P. 948*

కళాకారులందరూ భవిష్యత్తును దర్శించగలిగినవారే. వ్యాసుడు, వాల్మీకి, టాగూరు, కాళిదాసు మొదలగు వారి రచనలు చదివితే భవిష్యదర్శనాలు మనకు కనిపిస్తాయి. ఈ భవిష్యత్తులు లేకుండా నాగరికతలకు చలనం లేదు. భవిష్యత్తుల మూలంగా మనిషి పురోగతి సాధిస్తాడు. లేకపోతే అతడు జడజీవిగా ఉండేవాడు. భూమి మీద మనిషి పురోగతికి శ్రీ అరవిందులు రెండు ప్రధాన కారణాలను చెప్పారు. మొదటిది, సృష్టిలో మిగిలిన జీవులకన్న భిన్నంగా, మనిషి భవిష్యత్తును గురించి ఆలోచించగలడు. రెండవది, అతడు పునర్జన్మనిస్తాడు కనుక అతడి ఆత్మ గతం నుంచి వర్తమానానికి, వర్తమానం నుంచి భవిష్యత్తుకు ఉత్తరోత్తరంగా పరిణామక్రమానికి లోనవుతూ ఉంటుంది. భవిష్యకళ, సామర్థ్యాలు అన్నీ మనిషిలోని ఆత్మవ్యక్తీకరణలే. మనిషిలో చైతన్యస్థాయిలు వికసి స్తున్నాయంటే, అతడి సామర్థ్యాలు, నైపుణ్యాలు అతడు శ్రద్ధ చూపే ప్రత్యేక రంగాలు భవిష్యత్తులో అపరిమితంగా పెరుగుతాయి. తొలినాళ్ళలోని గ్రీకు తత్త్వవేత్త హెరాక్లిటస్ 'రోజూ నేను కొత్త సూర్యుణ్ణి చూస్తాను' అన్నాడు. దీని అర్థం అతడు భవిష్యత్తును కొత్త రూపాల్లో, పరిపూర్ణతల్లో చూడాలని కోరుకుంటున్నాడని. కేవలం కవిత్వ సామర్థ్యాలే కాకుండా, మిగిలిన సామర్థ్యాలు అన్నీ కూడా భవిష్యత్తులో తప్పనిసరిగా పెరగవలసినవే.* ఈ సామర్థ్యాలు, నైపుణ్యాలు అన్నీ మనిషి స్వభావం నుంచి పుట్టినవే. మనిషి సచేతన రూపొందుతూ, ఎదుగుతూ పరిపూర్ణమవుతూ ఉన్నపుడు అతనికి సంబంధించిన మిగిలిన నైపుణ్యాలు, లక్షణాలు అన్నీ తప్పనిసరిగా ఎదగవలసి ఉంటుంది. కవిత్వం కూడా ఇటువంటి గుణమే. ఇది మనిషికి జన్మతః సిద్ధించి భవిష్యత్తులోకి ఎదుగుతూ కొత్తకోణాలను ఆవిష్కరింపచేస్తుంది. భవిష్య కవిత్వంలో కూడా మిగిలిన కళలలో వలెనే మనిషి ఆశయాలపై ఆధారపడి కవిత్వ సామర్థ్యం ఉంటుంది. తీవ్రమైన ఆశల వల్ల కవిత్వంలో తీవ్రమైన అభివ్యక్తి ఉంటుంది. అందువల్ల ఆశలపై ఆధారపడిన



కవిత్వం దివ్యీకరణ ప్రక్రియ. కవిత్వమంతా కవికి గల సహజమైన ఆశల రూపం. ముందు చెప్పుకొన్నట్లుగానే భవిష్యత్తు కవిత్వం అంతా కంటికి ప్రత్యక్షంగా కనిపించేది కాదు, కాని ఇది ప్రక్రియలో భాగంగా రూపొందవలసినదే. కవులు తీవ్ర భావాలను సంకోచింప చేసుకొంటున్నపుడు, భవిష్యవాది తన దృష్టిని విశాలం చేసి శాస్త్రీయమైన పద్ధతిలో వర్తమాన సూచనల ద్వారా భవిష్య సంఘటనలను చూడగలడు. అందువల్ల భవిష్య వాదులు వాస్తవంగా భవిష్యవాదులే. వీరు శాస్త్రీయమైన మూలాలపై ఆధారపడతారు. అటువంటివారే జరగబోయే సంఘటనలకు సంబంధించి జోస్యాలను చెప్పడంలో సఫలం కాగలరు. భవిష్యవాదులలో మొదటివర్గం వారు విజ్ఞాన శాస్త్రం ద్వారాను, రెండోవర్గం వారు ఆధ్యాత్మికత ద్వారాను ప్రేరితులయ్యారు. పరిపూర్ణ తాత్త్వికత (Integral Philosophy) దృష్ట్యా విజ్ఞాన శాస్త్రం, ఆధ్యాత్మికత రెండూ సమాంతరంగా ఉండటానికిదే కారణం.*

ఈనాడు భవిష్యవాదం ఆధునిక ఆలోచనలో భాగమైంది. ప్రతి మనిషి భవిష్యత్తులోనికి ఎదగాలనుకొంటాడు.* భవిష్యత్తులోకి ఈ రకంగా ఎదగటం – తెలిసినదాని నుంచి తెలియనిదానికి అతడు చేసే ప్రయాణాన్ని సూచిస్తుంది. జ్ఞాన పరిధిలో ఇంద్రియాలు, హేతువు, సహజజ్ఞానం, రహస్యోద్ఘాటన వంటివి ఉపకరణాలుగా ఉంటాయి. ఈ మాధ్యమాలన్నీ ఉత్తరోత్తరంగా బలీయమైనవి. ఈ ఉపకరణాలన్నీ వర్తమాన మానవుణ్ణి భవిష్యత్తులోనికి నడిపిస్తాయి. భవిష్య కవి అంటే భవిష్యత్తును గురించి రచించేవాడు. భవిష్యత్తును గురించి ఆలోచించేవాడు. భవిష్య కవిత్వానికి సంబంధించి ఒక అంశాన్ని స్వీకరించడం కఠినమైంది. తాము రాసిన కవిత్వంలో బాహిరంగాను, అంతర్గతంగాను ఏం చెబుతున్నామనేది కవులకే ఒక్కోసారి అర్థం కాదు. రెండోది, కవి చెప్పిన పద్ధతిలో ఇతివృత్తం మనకు స్పష్టంగా తెలియకపోవచ్చు. మూడోది, కవిత రాయడానికి

దోహదపడిన పరిస్థితులు తరువాతి కాలంలో మారిపోతాయి. అదేవిధంగా ఉండవు. కొంతమంది కవులు జీవిత స్థితిగతులు, తమ కాలం నాటి సంఘటనలు గురించి ప్రముఖంగా రాసే అలవాటు కలిగి ఉంటారు. కొంతమంది కవులు నైతికమైన ప్రభావాలను చూపించే రచనలు చేస్తారు. కొంతమంది కవులు తమ ఇష్టానుసారం తమ ఆనందం కోసమే రచనలు చేస్తారు. తమను తాము అభివ్యక్తం చేసుకోవాలనుకొనే కోరికను ఈ కవులు వ్యక్తం చేస్తారు. వీరు సహజ కవులుగానో లేదా చైతన్య స్రవంతి కవులుగానో ఉంటారు. ప్రపంచస్థాయి వ్యవహారాల మీద ఆసక్తి కలిగినవారు మానవాళి భవిష్యత్తు పట్ల, పరిణామ క్రమ విధిపైన శ్రద్ధ కలిగి ఉంటారు. వీరే నిజమైన భవిష్య కవులు, ఇటువంటి వారిలో ప్రతియుగంలోను ప్రపంచనాగరికతలపై ఆధిపత్యం వహించిన కవియోగులు కూడా ఉంటారు. ఇంకా తమను తాము భవిష్యత్తు కవులుగా రూపుదిద్దుకొనవలసిన కవులు ఉన్నారు లేదా ప్రపంచస్థాయిలో జరగబోయే సంఘటనలను గురించిన కొత్త ఆలోచనలు, లక్ష్యాలను చెప్పగల కవులు ఇంకా భూమి మీద జన్మించవలసి ఉండవచ్చు.

కవిత్వకళకున్న భిన్నమాధ్యమాలను గురించి చెప్పడం కష్టం. జన్మసిద్ధ కవులు జరగబోయే సంఘటనలను గురించి స్వచ్ఛందంగా పుట్టే తమ ఆలోచనల ద్వారా వ్యక్తం చెయ్యగలరు. బహుశ దీనికి కారణం వారికి గుప్తమైన అంతర్దృష్టి ఉండి ఉండవచ్చు. మరికొందరు కవులు తమకున్న సున్నితమైన స్వభావం ద్వారా, వర్తమాన సంఘటనల నుంచి మౌలికమైన అంశాలను గ్రహించి భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను ఊహించారు. కొంతమంది ప్రసిద్ధులైన కవులు వర్తమాన, భవిష్యత్తు సంఘటనలను గురించి పాఠకులు ఏమనుకొంటున్నారో చెప్పాలని ప్రయత్నించారు. వీటన్నిటిలోను కవిత్వ కళ భిన్నంగా ఉంటుంది. మొదటి శ్రేణి కవుల్లో సృజనాత్మక ప్రక్రియ దార్శనిక



స్థాయికి చేరి శక్తివంతమైన భవిష్యసూచనగా ఉంటుంది. వారి జ్ఞానమంతా చాలా వరకు స్ఫూర్తి పొందినదిగాని లేదా తెలియజెప్పేదిగా గాని ఉంటుంది. వారి సామర్థ్యమూ, నైపుణ్యము వారి నిగూఢమైన స్వభావం నుంచి పుడతాయి. ఆధునిక శాస్త్రీయ ప్రభావాలతో మరో శ్రేణిలోని కవులు జరగబోయే సంఘటనలను చెప్పినపుడు వారి అభివ్యక్తి మరింత క్రమబద్ధంగా ఉంది.[1] జన్మసిద్ధమైన సృజనాత్మక ప్రతిభ ఉన్న వారికన్న ఈ కవులు తక్కువ వారేమీ కాదు. కాని అటువంటి కవులు ఒక నిర్దిష్టస్థాయిలో శాస్త్ర, ఆధ్యాత్మికతల సంయోజనాన్ని లక్ష్యంగా పెట్టుకొంటారు. జరగబోయే సంఘటనలను గురించి జోస్యం చెప్పకుండా వారు భావి సూచనను శాస్త్రీయంగా చేస్తారు. సమాజంలో ప్రస్తుతమున్న బాధలపై ఆధారపడిన ప్రగతిశీల కవులందరూ సానుకూల ఫలితాలను పొందగలిగే విధంగా ఆశించిన భవిష్యత్తులను చూపించడంలో విఫలమయ్యారు. వారి రచనల్లో సామాజిక ప్రతిస్పందనలు (విప్లవాలు), ఆశాభంగాలు మాత్రమే ఉంటాయి. వాటిలో మార్గదర్శకత్వంగాని, అనుకూల పరిష్కారాలు కాని ఉండవు. వారు పరిస్థితులను భూతద్దంలో నుంచి చూడడమే దీనికి కారణం. కవికి కావలసినది అతడికి ఏం కావాలో అది కాదు. అతడు గొర్రెల కాపరిలా ఆ శతాబ్దిలోని ప్రజలను రాబోయే ఉన్నతోన్నత మానవాశయాలవైపు నడిపించాలి. మానవ పరిపూర్ణత, మానవ సంతృప్తి, తన ఉన్నత స్వభావాన్ని గుర్తించగలగడం ఏ రకమైన కవికైనా ముఖ్యం. ఈనాడు కవిత్వమంటే లయ, ఛందస్సు, శబ్దం – భావం, వ్యాకరణం – భాషలను శాస్త్రీయంగా కలిపి చెప్పడం కాదు. సమాజాలు ఎదుర్కొనే వాస్తవాలను నొక్కి చెప్పినట్లుగా కవిత్వ సంప్రదాయాలను చెప్పడం జరగలేదు. అందువల్ల

1. *G.N. Reddy, The Influence of English on Telugu Literature, 1988, vide P. 88-89*

కవిత్వమంటే ఊహాజనితం, అవాస్తవమైన అభివ్యక్తి కాదు. కవిత్వమంటే జరుగుతున్న, జరిగిపోయిన, జరగబోయే సంఘటనల ప్రతిబింబం. కాని దురదృష్టవశాత్తు దైనందిన రాజకీయ పరిస్థితులు సామాన్య కవుల ఆలోచనా ప్రక్రియలలోనికి త్వరితంగా చొరబడుతున్నాయి. అందువల్ల వారు జీవితంలో వెంటనే శ్రద్ధ చూపవలసిన వాస్తవ సమస్యలకే పరిమితమైపోతున్నారు. అందువల్ల దీనిని ముఖ్యంగా ప్రాంతీయ భాషలలో ఆధునిక కవిత్వ క్షీణతగా లెక్కించకూడదు.

పలువురు గొప్ప రచయితలను, మేధావులను అధ్యయనం చేసిన మీదట – భవిష్య వాదమంటే వర్తమానం గురించిన మన ఆలోచనలు, అనుభవగ్రాహ్యమైన మన భావనల నుంచి పుట్టినది అని చెప్పవచ్చు. ఎదుగుదల పట్ల, పరిపూర్ణత పట్ల మనకు గల ప్రేమను భవిష్యత్తు మీద ప్రేమ వ్యక్తం చేస్తుంది. భవిష్యత్తులోని సంఘటనలను గురించిన ఆలోచనలు, దర్శనాలను వింగడించి చెప్పడానికి యత్నించే వారున్నారు. నిజానికి రెంటి మధ్యా స్పష్టంగా చూపించగల తేడా లేదు. పాశ్చాత్య తత్త్వవేత్తలు భవిష్యశాస్త్రాన్ని (futurology) శాస్త్రీయమైన అవగాహనవైపు నడిపించారు. భారతీయ యోగులు భవిష్యద్దర్శనం చేయగలగటం ఆధ్యాత్మికత, మార్మికతల వల్ల జరుగుతుందన్నారు. తత్వశాస్త్రంలో వలె ఇవి భిన్నమూలాలు కలవైనా పదార్థం, ఆత్మల వలె సమాంతరంగా ఉంటాయని ఈ రెండు ధోరణులను మనం విశ్లేషిస్తే తెలుస్తుంది. అందువల్ల ఈతరం మేధావులు భవిష్యవాద ఆలోచనలను ఎటువంటి పక్షపాతం లేకుండా చెప్పడానికి పరిపూర్ణ లేదా సమగ్ర భావనను అభివ్యక్తం చెయ్యాలి. సంఘటనల వెనుక ఉన్న సత్యాన్ని, ప్రస్తుత జీవిత పరిస్థితులనుంచి భవిష్య సంఘటనలను దర్శించగల కోరిక వారికుండాలి. తమలో తాము కలహించకుండా, తమ వ్యాఖ్యానాలలో



విభేదించకుండా, ఈ విషయానికున్న అపరిమితమైన ప్రాముఖ్యాన్ని నూతన దృక్కోణంలో అర్థం చేసుకొనగలిగితే వారి విభేదాలన్నీ సమసిపోతాయి. భవిష్యవాది నూతన జ్ఞానాన్ని గుర్తించగలవాడు. నూతన ఆలోచనలను శాస్త్రీయంగా నిర్మించేవాడు. రెంటికీ ప్రయోజనం ఒకటే. మానవ ప్రయత్నాన్ని ఉన్నతం చేయడం, అతడి శక్తిసామర్థ్యాలను తెలుసుకొనడం, ఆలోచనా ప్రక్రియను కేంద్రాభిముఖం చేయడం, భూమి మీద నూతన జీవులు సాక్షాత్కరిస్తాయనే విశ్వాసం, ఉన్నతోన్నత జీవిత లక్ష్యాలవైపు వ్యక్తిని ఉన్ముఖం చేయడం మొదలైనవన్నీ భవిష్యవాద ఆలోచనకు అవసరమైన అంశాలు.[1] భవిష్యవాద శాస్త్రాన్ని దాని దార్శనిక, భావనాత్మక అంశాలకు ప్రాధాన్యత నీయకుండా పూర్తిగా శాస్త్ర విషయంగా భావిస్తే, అది ఆధునిక విజ్ఞానానికి సంబంధించిన ఒక విషయంగానో లేదా ఆసక్తి రహిత విషయంగానో ఉంటుంది. అదేవిధంగా భవిష్యశాస్త్ర రంగంలోని ఈ తరం మేధావులు మార్మిక దర్శనాలు, జోస్యాలపైనే ఆధారపడి వాస్తవ పునాదులను చూడలేకపోతే అది భవిష్యత్తును చూడగలిగే శాస్త్రంగా ఉండలేదు. అందువల్లే రూపం, విషయాల మధ్య పరిపూర్ణమైన సమగ్రత ఉండడం భవిష్యత్తును తెలుసుకొనడానికి అవసరం. దీర్ఘకాలంగా ప్రత్యేక శాస్త్రాలుగా గుర్తింపబడిన అంశాలుండగా, విజ్ఞానానికి సంబంధించిన కొత్త విషయానికి తగినంత గుర్తింపు వచ్చి శాస్త్రంగా నిలబడుతుందని భావించలేం. అన్ని విద్యావిషయా(డిసిప్లిన్)లకు చివరి ఫలితం భవిష్య సంబంధ ఆలోచనే అనేది ప్రత్యేకించి చెప్పడం అవసరం. ఆధునిక విజ్ఞానానికి సంబంధించిన అన్ని కోణాల నుంచి లక్ష్యాలను చేరలేకపోతే మన భవిష్య సంబంధ ప్రయత్నాలకు సార్థకత ఉండదు. అందువల్ల ట్రాన్స్‌డిసిప్లినరీ

---

1. *Sri Aurobindo and the Mother, towards a beautiful future, The supramental world, P.25*

పద్ధతి ద్వారా వ్యక్తి ఆశల తీవ్రతను ఆధారం చేసుకొని కోరుకున్న లక్ష్యాలను సాధించవచ్చు. మనలో ప్రతి ఒక్కరికీ భవిష్యశాస్త్రం (ఫ్యూచరాలజీ) ఇప్పుడిప్పుడే తయారవుతూ, పెరుగుతున్న దశలో ఉందని తెలుసు. అయితే ఇది తెలిసిన దాని నుంచి తెలియని విషయాలవైపు పయనిస్తూ నూతన ఆలోచనా విధానంలో సమగ్ర భాగమైందనడం సుస్పష్టం. భవిష్యశాస్త్రాన్ని రెండు స్థాయిలలో అవగాహన చేసుకోవాలి. సంఘటనల క్రమంలో వాస్తవమైన అనువర్తన ఒకటి. హేతుబద్ధమైన పునాదులపై ఆధారపడి ఏర్పడిన ఉన్నతమైన భావనాత్మక స్థాయి ఒకటి. ఈ సబ్జక్టు (విద్యావిషయం) బాగా విస్తృతమై పరిశోధనలన్నిటికీ, రచయితలకూ కూడా ఆధునిక జ్ఞానాన్ని నేర్చుకొనే విషయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. భౌతిక (Physical), మానసిక (Mental), చిత్త (Phychical), ఆధ్యాత్మిక (Divine) స్థాయిలలో జరిగిన మానవ పరిణామక్రమం భవిష్య సంబంధమైన ఆలోచనల పెరుగుదల ప్రక్రియలో తప్పనిసరిగా సహకరిస్తుంది.

నూతన జ్ఞానం అవతరించాక, కొత్త కొత్త విద్యావిషయాలు ఆవిర్భవించి ఎదగడంతో భవిష్య సంబంధమైన ఆలోచన అపరిమితం అయింది. భావాల సర్వశ్రేష్ఠతే ఎదుగుదల, పరిపూర్ణతల దిశలో భవిష్యవాద ధోరణులు నడుస్తున్నాయనడానికి నిదర్శనం. వర్తమానం గురించి తీవ్రంగా ఆలోచించడం వల్ల వర్తమానమే భవిష్యత్తులోనికి ప్రవహిస్తుంది. అయితే, సామాన్యంగా భవిష్యత్తులను నియంత్రించే అంశాలు సాధారణంగా పర్యావరణ పరిస్థితులపైన, బహువిద్యావిషయ (multi disciplinary) దృక్పథాలపైన ఆధారపడి ఉంటాయి. * వీటన్నిటినీ మించి మానవుని జాగృతే అతడి లోపల, బయట ఉండే స్వభావాన్ని నూతన జ్ఞానం వైపు తీసుకువస్తుంది. ఎదుగుదల, నిర్దుష్టత, పూర్ణతల



దిశగా సాగే మనలోనిఆశలను ఆధారం చేసుకొని కొత్త జ్ఞానం బహిర్గతమవుతుంది. శ్రీ అరవిందులు తన గ్రంథాలలో చెప్పిన అత్యున్నత తాత్త్వికత ఇది. ఆయన గ్రంథాలన్నీ నూతన జ్ఞానానికి, ఆలోచనలకు, భవిష్యదృష్టికి ఆధారగ్రంథాలుగా పరిగణింపబడు తున్నాయి. కొంతమంది రచయితలు శ్రీ అరవిందులను భవిష్య సంబంధ ఆలోచనా పరునిగా కన్న కవియోగిగా భావిస్తారు. జ్ఞాన సంబంధమైన విద్యావిషయంగా భవిష్య శాస్త్రాన్ని కొత్తవిషయంగా భావించలేం. ఇది మన ప్రాచీన ఆలోచనలోనే ఏదో ఒక రూపంలో ఉంది. భవిష్యత్తును గురించి చెప్పడం కన్న సంపూర్ణమైన పరిపూర్ణతకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. పాశ్చాత్యులు భవిష్యత్తును గురించిన సూచనలను జోస్యంగా చెప్పారు. కాని భారతీయ మేధావులు భవిష్యసంఘటనలను చూపగలిగే మార్మికమైన దృశ్యాలను సూచించారు. ఇవి కేవలం భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను తెలుసు కొనడానికే కాదు. మరింత జాగృతితో తనను తాను పరిపూర్ణం చేసుకొనడానికి, సంఘటన లను, జరుగుతున్న వాటిని సంపూర్ణంగా గ్రహించడానికి కూడా. అందువల్ల భవిష్యశాస్త్రం కొందరు పాశ్చాత్యులు భావించినట్లుగా ఒక మాధ్యమం కాదు. ఇది జాగృతి. భిన్న రంగాలలో నిరంతరం పెరిగే నూతన జ్ఞానాన్ని, ఆధునిక జ్ఞాన మార్గాలను వ్యాఖ్యానించే దశకు పరిపూర్ణత చేరింది. తొలినాళ్ళలో కవిత్వాన్ని ఉపనిషద్యోగులను గురించిన పాటగా భావించేవారు. ఈ యోగులు దైవాన్ని పలురీతుల్లో వర్ణిస్తూ, కీర్తిస్తూ కవితాగానం చేసేవారు. భారతదేశంలో కవిత్వం మౌలికంగా దైవకీర్తనకు సంబంధించిన పాటగా ఉండేది. తర్వాతి కాలంలో చదువుకొన్న ప్రతి పండితుడూ ఇదేవిధంగా కవి అయ్యాడు. కవిత్వ ప్రయోజనం చైతన్యపు ఉన్నత స్థాయులను సాక్షాత్కరింపజేసుకొనడం. తరువాతి తరాలలో ప్రాచీన పండితులు తర్కశాస్త్రాన్ని, అలంకార శాస్త్రాన్ని నేర్చుకొని భగవంతుణ్ణి కీర్తిస్తూ పద్యాలు రాశారు. దైవ

ప్రశంస, కీర్తిగానమే వీటిలక్ష్యం. అందువల్ల ప్రాచీన కాలంలో ప్రతి సంస్కృత పండితుడూ కవి అయి ఉండేవాడు. పాండిత్యానికి మూలం ప్రజ్ఞ. ఈ ప్రజ్ఞ కవిత్వానికి పునాది. దీని లక్ష్యం ఉన్నతమైన ఆధ్యాత్మికత. ఈ మార్గంలో ప్రాచీన సాహిత్యాన్ని పునరుద్ధరించడం జరిగింది. ప్రధానంగా బ్రహ్మసూత్రాలు, వేదాలు, ఉపనిషత్తులు. ఎందరో గొప్ప పండితులు గీతను వ్యాఖ్యానించారు. వీరిలో ఆదిశంకరుడు, రామానుజాచార్యుడు, బి.జి. తిలక్ మొదలైనవారున్నారు.[1] మహాభారతంలోని అమరమైన కథలలోను, బృహదారణ్యకోపనిషత్తులోను గీతలోని ఇతివృత్తం ఉంది. అయితే దీనిలో అంతర్లీనంగా భవిష్య సంబంధమైన భావాలున్నాయి. ప్రాచీనయుగానికి చెందిన గొప్ప పండితులందరూ సామాన్యమైన ప్రాపంచిక పరిమితులను అధిగమించారు. వారు అజ్ఞాత ప్రపంచాలలోనికి పయనించి భవిష్యత్తును తెలుసుకోవాలనుకొన్నారు. భవిష్య పురాణం ఈ కోవలోనికి చెందిన వాటికి విశిష్టమైన ఉదాహరణ. అయితే ఈ ప్రక్రియ కొనసాగు తున్నపుడు మనిషి ఆలోచనలు, చైతన్యాలలో జరిగే సాహసాలలో గొప్ప గొప్ప సంభావ్యతల వైపు నాగరికతల స్వభావం పయనించింది. మనిషి లక్ష్యాలు, విధి వంటి వాటిలో గుర్తించదగిన సంస్కరణ జరిగింది.* భవిష్య సంబంధ ఆలోచనకున్న ఈ ప్రాచీన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ విద్యావిషయాని(డిసిప్లిన్)కి వర్తమానంలోని అవకాశాలను పరిశీలిస్తే, దీని ప్రయోజనం, మానవుని హక్కులకు దీనికి ఉన్న సంబంధాన్ని గురించిన భిన్నమైన అభిప్రాయాలు, మనను నిరుత్సాహానికి గురిచేస్తాయి. మనిషి పరిణామక్రమ అర్హతలు చాలావరకు అన్ని స్థాయిలలోను అతడు పరివర్తన చెందడంపై ఆధారపడి ఉంటాయి. అన్ని వేళలా ఎదుగుదల, చలనం ఉంటాయనే

1. *Reddy V.N.K. Adishankara and Sri Aurobindo, D.K. Publishers, Delhi. 1992, P. 12*



మానవప్రకృతి రహస్యం స్పష్టంగా మనకు తెలుస్తూనే ఉంది. మానవ ఆలోచనకన్న మానవ చైతన్యమే ఈ రహస్యానికంతటికీ మూలం. మనిషి భౌతికమైన జీవి కాడు. శరీరము, ఎముకలు ఉండి, పంచేంద్రియాలు నిర్వహించే సంస్థ కూడా కాడు. అతడు పొట్టపై ఆధారపడి నడిచే మెదడు కన్న ఎంతో ఎక్కువ. మనిషి రూపొందుతున్న చైతన్యం. చైతన్యమాధ్యమం. పరిణామ క్రమంలో నేర్పరి. మనిషిని ఈ రకంగా అనుశీలించడం ద్వారా భవిష్య సంబంధ ఆలోచనలో నూతన దృక్కోణాన్ని కనుగొనవచ్చు. భవిష్య శాస్త్రాన్ని ఒక విషయంగా గ్రహిస్తే అది పరిమితమైన భావన మాత్రమే అనిపిస్తుంది. కాని, ఇప్పుడిప్పుడే రూపొందుతున్న ధోరణిగా వర్తమానం నుంచి భవిష్యత్తులోనికి సాగే మానవ చైతన్యం. ఇది పరిపూర్ణత కోసం అవిరామంగా సాగే ప్రక్రియ. దీనికి హద్దులు లేవు. ఇది అనంతం. అవిరామం. ఈ కారణంగానే మానవ నాగరికత శాస్త్రీయంగా కూడా మెరుగైన జాతుల దిశగా వేగంగా కదులుతోంది. వర్తమాన మానవుడు పరిపూర్ణ మానవ ప్రపంచంవైపే కాక, ఉత్తమ మానవత్వ (superman hood) ఆదర్శంవైపు కూడా పయనించే అవకాశం ఉంది. దీనిని శ్రీ అరవిందులు తమ మహత్తర రచన "లైఫ్ డివైన్"లో వివరించారు. ఈ సత్యాలన్నీ ఉపనిషత్తుల్లో ప్రాచీన యోగులు, ఋషులు బోధించారు. అయితే శ్రీ అరవిందయోగి దీనిని వివరించిన విధానం నూతనమైంది. దీనిలో ఆధునిక వివరణలను సముచితంగా కలిపి వ్యాఖ్యానించారు. శ్రీ అరవిందులు మానవుని భవిష్య పరిణామ క్రమాన్ని గురించి, విశ్వజ్ఞానాన్ని గురించి చెప్పిన అంశాల వల్ల భవిష్యశాస్త్రం కొత్త మలుపు తిరిగి నూతనోత్తేజాన్ని పొందింది.

## ఆవిర్భావ వికాసాదులు

కవిత్వ పరిణామక్రమాన్ని చారిత్రకంగా అధ్యయనం చేస్తే – మనకు పలుదశల్లో పలు రకాల కళాత్మక అభివ్యక్తులు కనిపిస్తాయి. మొదట దైవాన్ని కవితామయంగా కీర్తించడం కవిత్వం అయింది. తరువాత కవిత్వం వ్యాకరణనైపుణ్యంగాను, ప్రతిబింబం గాను అయింది. కవిత్వం మానవ, విశ్వరహస్యాలను తెలుసుకొనడం ఆరంభించింది. ప్రకృతిని ప్రశంసించడంతో చారిత్రకంగా కవిత్వ పరిణామక్రమం మొదలైంది. ఉదాహరణకు సెలయేళ్ళ గలగలలు, పక్షుల కిలకిలారావాలు, సూర్యోదయాస్తమయాలు, పచ్చికబయళ్ళు, అడవుల్లోని పొడవైన చెట్లు, మొదలైన వాటిని ఎంతో రమ్యంగా చిత్రించారు. కొన్నిసార్లు ప్రకృతిలోని భిన్నత్వాన్ని కవులు ప్రతీకాత్మకంగా వ్యక్తపరిచేవారు. చివరికి ప్రకృతి సంపదలు, వరదలు, తుఫానులు భూకంపాలు కూడా కవితా వస్తువులయ్యాయి. తరువాతి కాలంలో స్వాతంత్ర్యం, స్వేచ్ఛ మొదలైనవి, తిరుగుబాటు ఉద్యమాలు కూడా కవితా వస్తువులయ్యాయి. ఇటీవలి కాలంలో హింసను కూడా శౌర్యంగా కవులు వర్ణిస్తున్నారు. వాస్తవానికి ప్రాచీన కాలంలో హింసను దుష్టశక్తులను దునుమాడే మాధ్యమంగా వర్ణించారు. ఏ దశలోనూ, ప్రాచీన, మధ్యయుగ, ఆధునిక కవిత్వ పరిణామక్రమంలో దీనిని ప్రోత్సహించలేదు. కాని సమకాలీన ప్రగతిశీలవాదులు రచయితలు, కవులు కూడా హింసను, వినాశనాన్ని ప్రోత్సహించే ఇతివృత్తాలతో రచనలు చేశారు. ఈ ప్రక్రియలో ఒక విధమైన ప్రగతిశీల కవుల ముందుకు ప్రతిచర్యావాదం వచ్చింది. మళ్ళీ కొద్దికాలం కిందట గొర్బొచెవ్ పెరిస్త్రోయికా (Peristroica), గ్లాస్‌నాస్త్ (Glosnost) లలో వ్యక్తమైన మానవతావాద మౌలిక భావనల వల్ల ఐక్యత, ఏకరూపతల వంటి మానవతావాద ఆదర్శాలు, విశాలత వంటి వాటి



గురించిన చైతన్యం ముందు ఈ కవులే తలవంచవలసి వచ్చింది. అప్పుడు వారు దీర్ఘకాలికంగా ఉన్న తమ నమ్మకాలు పరివర్తన చెందడం ద్వారా మానవజాతి వైభవోన్నతమైన భవిష్యత్తులను గురించి నిరీక్షిస్తుందని గమనించడం మొదలుపెట్టారు. మానవ చైతన్యం ప్రతిక్షణం నూతన దృక్కోణాలవైపు అభివృద్ధి చెందుతూ ఉంటుందనేది సుస్పష్టం. ఈ కారణంగానే, వర్తమానం నుంచి భవిష్యత్తులోనికి కవిత్వ ఉద్యమం ఉండేది. మానవ స్వభావంలో దాగున్న రహస్యాలను, శక్తిసామర్థ్యాలను కవి తెలుసుకొన్నందువల్లే ఇది సాధ్యమైందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. భవిష్య సంబంధమైన ఆలోచనను గురించి ఒక నూతన ఉద్యమం ప్రగతిశీల రచయితలు, కవుల నుంచి మొదలైంది.[1]

ఇటీవల జ్ఞానాభివృద్ధి జరగడం, బహుళమైన విద్యావిషయాలు ప్రవేశించడం వల్ల, వివిధ విద్యావిషయాల మధ్య పరస్పర సంబంధం ఏర్పడింది. దీని ఫలితంగా ప్రతి స్థాయిలోను ఏకీకృతమైన జ్ఞానం రూపొందుతోంది. ఒక ప్రత్యేకమైన అంశాన్ని బాగా ప్రాముఖ్యమిచ్చి చెప్పడం లేదు; బదులుగా, ఏకీకరణ ప్రక్రియలకు బహుళ మార్గాలను అనుసరించడం జరుగుతోంది. సార్వత్రిక జ్ఞానం, పరిపూర్ణ భావనలు ఆలోచనలలోను, వస్తువులలోను అంతర్గతంగా ఉన్న సత్యాలను శోధించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ సార్వత్రిక భావాలు వర్తమాన మానవుడిని భవిష్య సంబంధమైన ఆలోచనలవైపు, ప్రయత్నాల వైపు మళ్ళిస్తున్నాయి. విజ్ఞానశాస్త్రం, సాంకేతిక శాస్త్రం, మానవతావాద, పరహితవాద దృక్పథాలన్నీ ఒకే ఆశల సెలయేరులో సంయోజనం చేయబడ్డాయి. ఈనాడు సంకుచితమైన ప్రత్యేక విద్యావిషయాలు, సంబంధిత విద్యావిషయాల మధ్య పరస్పర సంబంధం

---

1. *Reddy V.N.K. Adishankara and Sri Aurobindo, D.K. Publishers, Delhi. 1992, P. 12*

గల సామాన్యాంశాలను గుర్తించాయి. మొదటి శ్రేణి రచయితలు, మేధావులు, ఉద్దేశ్యాలు, లక్ష్యాలను కేంద్రీకరించవలసిన ఆవశ్యకతను గురించి పదే పదే నొక్కి చెబుతున్నారు. కాని పుట్టగొడుగుల్లా వస్తున్న రచయితలు, పత్రికా విలేఖరులు మొ॥వారి వల్ల నిజమైన జ్ఞానం, దాని రహస్యాలను వెలికితీయగల ప్రయత్నాలు తగినంతగా జరగడం లేదు. కింది స్థాయిలలో జరిగే జ్ఞాన సముపార్జన ప్రక్రియలో బహుముఖీనత వలన ఆధునిక జ్ఞానంలో అడ్డంకులు ఎదురవుతున్నాయి. దీని ఫలితంగా ఒక ప్రక్క విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక శాస్త్రాల మధ్య, మరో ప్రక్క మానవ కేంద్రిత తాత్త్వికతలోను సమన్వయ పూర్వకమైన ఆలోచన కనిపించడం లేదు. మానవ కేంద్రిత తాత్త్వికత మానవీయ శాస్త్రాలపైన, పరహితవాద దృక్పథాలపైన ఆధారపడినది. సాహిత్యము, కవిత్వాల అభివృద్ధి పరిణామక్రమంతో ప్రత్యక్షంగా ముడిపడి ఉంది. పరిణామక్రమం అవయవాల ఎదుగుదలలో మాత్రమే కాక, జ్ఞాన విషయాలకు సంబంధించి కూడా క్రమమైన అభివృద్ధిని, పెరుగుదలను కలిగి ఉంటుంది. శాస్త్ర, శాస్త్రేతర విద్యావిషయాలన్నీ కూడా పరిణామక్రమ ప్రయత్నాలకు లోబడి ఉంటాయి.

పరిణామ క్రమం ఎంతో ప్రముఖమైన పాత్రను ఎల్లప్పుడూ పోషిస్తూ ఉంటుంది. మనిషి, అతడి జ్ఞాన రంగాలు అన్నీ కూడా జ్ఞాత, అజ్ఞాత భవిష్యత్తుల వైపు క్రమంగా అభివృద్ధి చెందుతూ ఉంటాయి. భవిష్యత్తు రెండు వైపులా పదునైన కత్తి వంటిది. మనిషిని అవిరామంగా తన వైపు నడిపించుకొనే లక్షణం దీనికి ఉంది. అదే సమయంలో అది మనిషి తనను తాను తెలుసుకొనేలా అతడి చైతన్యంలోనికి అంతర్వలనం చెందుతూ ఉంటుంది. రెండు రకాలుగాను మనిషి ఎదుగుదల, పరిపూర్ణతలవైపు ప్రయాణిస్తూ ఉంటాడు. భవిష్యత్తును కాలము, స్థలమని (space) నిర్వచించలేం. వాటిని వివరించగల గతంతో గాని,



వర్తమానంతోగాని భవిష్యత్తుకు సంబంధం లేదు. ఇది నూతన తరహాకు చెందినది. భవిష్యత్తులోని ప్రతిక్షణం చైతన్యానికి, ఎదుగుదలకు జరిగే నిరంతర ప్రవాహమని చెప్పవచ్చు. ఇది అనంతమైన ప్రక్రియ. అందువలనే ఒక సమయంలోనే ఎప్పుడూ ఉండలేం. కాలానికి సంబంధించిన ఈ తత్త్వాన్ని బాగా అర్థం చేసుకొనగలిగితే, జ్ఞానమంతా, సంఘటనలన్నీ వాటి పరిణామ క్రమం, ప్రగతులలో మనకు కొత్తగానే ఉంటాయి. భవిష్యత్తు చైతన్యానికి సంబంధించిన వాస్తవం, పరిణామ క్రమానికి సంబంధించిన చర్య అవుతుంది. ఈ కారణంగానే సృజనాత్మకత, భావనాత్మక జ్ఞానం మనలను కొత్త రంగాలలోనికి, సంపూర్ణంగా చేతనాత్మక విశ్వాసపు మూసలలోనికి తీసుకెళతాయి. దీనినే సమకాలీన కవిత్వానికి అన్వయించి చూస్తే అది అధిక శక్తిమంతమైన భావనల ప్రవాహంగా కనిపించదు. కవిత్వమంతా నూతన సృష్టి. ఇది మనిషిలోని స్వతంత్ర అస్తిత్వాన్ని తెలుసుకొనడం. అందువల్లే గొప్ప కవులందరూ స్వాతంత్ర్యాన్ని కోరుకొనేవారే కాదు. స్వాతంత్ర్యంతో మమేకమైనవారు. చైతన్యపు ప్రవాహం వీరి ముఖ్యలక్షణం. అంతే కాకుండా భవిష్య కవులకు ఆత్మను వ్యక్తం చేయగల శక్తులు కూడా ఉంటాయి. ఈ శక్తుల వలన నిజమైన కవులు భవిష్యత్తును సూచించగల ఆలోచనాపరులు, యోగులు అవుతారు. భవిష్య కవిత మూడో లక్షణం ఛందో నియమాలకు కూడా ఇది అతీతంగా ఉంటుంది.

ఇది కవిత్వంలా, ప్రార్థనలా కాకుండా మంత్రంలా ఉంటుంది. ఆత్మసాక్షాత్కారం పొందిన వారు రాసినది కాబట్టి భవిష్య కవిత్వం స్వయంప్రకాశమానంగా ఉంటుంది. అధిమానసిక చైతన్యం కవి సత్తను, శరీరాన్ని ఆక్రమించుకొని ఉంటుంది.* వాస్తవానికి అతడి శరీరమే సత్త. శరీరమంటూ

ఉంటే సత్త ఉన్నట్లే. ఈ కారణంగానే జ్ఞానం, సాహిత్యం, కవిత్వాలకున్న అన్ని నిర్వచనాలు అధిమానసిక జ్ఞానంగా పరివర్తన చెందుతాయి.[1] కవులందరూ నూతన జాతికి, నూతన సృష్టికి మార్గదర్శకులుగా ఉంటారు. అన్ని రకాల భవిష్యజ్ఞానానికి వలెనే భవిష్య కవిత్వం కూడా మానవ ప్రయత్నంతో పాటు కృప మీద కూడా ఆధారపడి ఉంటుంది. భవిష్య కవిత్వానికి ఒక లక్ష్యం (మిషన్) ఉంది. సందేశమూ ఉంది. మనిషికి ఉల్లాసపూరితమైన జాగృతి ఉంటుంది. అందువల్ల అతని ఉద్దేశ్యానికి ఒక లక్ష్యం ఉంటుంది. మనిషికి మనిషి ఇచ్చే సందేశం పురుషోత్తముడు (super man) అవ్వమని. అందువల్ల శ్రీ అరవిందులు మనిషికి నూతన వ్యక్తిత్వాన్ని, అతడి అస్తిత్వానికి నూతన తరహాను, చైతన్యాన్ని ప్రసాదించారు. శ్రీ అరవిందుల బోధనలు ఎన్నడూ మార్మికాలు కావు. అవి ఎల్లప్పుడూ వాస్తవాలనే సూచించాయి. శాస్త్రీయ జ్ఞానమూ, ఇతర రకాల జ్ఞానమూ ఎన్నడూ భిన్నమైనవి కావు. ఈ రెండింటి పద్ధతి ఒకటే. అందువల్లే భవిష్య కవిత్వం, భవిష్య జ్ఞానం, జ్ఞాన సంబంధమైన అన్ని శాస్త్రాలను అధిగమించి ఉన్నతోన్నతమైన సమగ్ర పరిపూర్ణతలో ప్రవేశిస్తాయి. జ్ఞానం ఒక మూసకు పరిమితం కాదు. జ్ఞానం వివిధ శాస్త్రాలకు సంబంధించి ఉంటుంది. కనుక ఇది సత్యం వైపు పయనించవలసిందే. భవిష్యకవిత్వానికి పునాదిగా నిలిచే భవిష్యవాదం వల్ల బహుళ ప్రయోజనాలున్నాయి. ఈ దశలో భవిష్యశాస్త్రం ఒక విద్యావిషయం (డిసిప్లిన్) మాత్రమే కాదు. ఇది నూతన లక్ష్యసాధనామార్గం. నూతన చైతన్య స్రవంతి. అప్పుడు మనిషికి నూతన దృక్కోణం లభిస్తుంది. దైవం మాత్రమే తన కృపను ప్రసరించి అతడిని తన వైభవం దిశగా మరలిస్తాడు. కవిత్వం ఎప్పుడూ ఒక కోరికో, ఉద్వేగమో కాదని ఇది ఎన్నడూ

1. *Sri Aurobindo, Letters on Poetry, Literature and Art 1993.*



అప్రయత్నంగానో, ప్రయత్నపూర్వకంగానో చేసే పని కాదని శ్రీ అరవిందులు అంటారు. ఈ ఎదుగుదల, పరివర్తన ప్రక్రియలలో రెండు మార్గాలున్నాయి. మానవుని ఆశయమైన ఆరోహణ, అవరోహణ లేదా కృపతో కలిసి తనను తాను తెలుసుకొనే నూతన జ్ఞానోదయం పొందటానికి ప్రయత్నిస్తుంది. ఈ కారణంగానే భవిష్యకవిత్వం ఆధ్యాత్మికమైనది, పరిపూర్ణ స్వభావం కలిగినదై మనిషి సాధించే మహనీయ లక్ష్యంగా ఉంటుంది.[1]

1. *Sri Aurobindo, The Life Divine, Newyork Edition, 1965, P. 101*

# అధోజ్ఞాపికల వివరణ

* భవిష్యశాస్త్రాన్ని వివిధ రచయితలు వివిధ రకాలుగా నిర్వచించారు. ఒక ప్రత్యేక శాఖలో అభివృద్ధి చెందుతున్న ధోరణిగా కూడా భవిష్యశాస్త్రాన్ని గురించి చెప్పడం జరిగింది. ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధుల గతితార్కిక పద్ధతిగా భవిష్యశాస్త్రాన్ని సోవియట్ భవిష్యశాస్త్రవేత్తలు నిర్వచించారు. భారతీయ చింతనలో భవిష్యశాస్త్రాన్ని భవిష్య పురాణం అంటారు. పురాణ రచయితలను గురించి ముఖ్యంగా భవిష్య పురాణాన్ని గురించి, దాని ప్రగతి, అభివృద్ధిని గురించి చెప్పినప్పుడు వివరించడం జరిగింది. కాని ఈనాడు భవిష్యశాస్త్రం కేవలం ఒక సబ్జక్టు కాదు. ప్రత్యేక విద్యావిషయం కూడా కాదు. ఇది ఒక ధోరణి లేదా బహు విద్యావిషయాల (multidisciplines) అధ్యయనం వల్ల పుట్టిన ఆలోచనా ధోరణి. పుట 22.

* సామాజిక శాస్త్రాలలో ఇంటర్ డిసిప్లినరీ, మల్టి డిసిప్లినరీ పద్ధతులలో పరిశోధన జరగడం మనకు తెలుసు. కాని ట్రాన్స్ డిసిప్లినరీ పద్ధతి నూతనమైన భావన. దీనిలో అన్ని విద్యావిషయాలు (డిసిప్లిన్స్) కొంతమేరకు ఉంటాయి కాని, ఇది వాటిని జ్ఞానపరంగా ఉన్నత పరిధులలోనికి తీసుకొని వెళుతుంది. ఇది అప్రయత్నంగానే భవిష్య దృక్పథాలకు దారితీస్తుంది. అయితే ట్రాన్స్ డిసిప్లినరీ దృక్పథం వివిధ పద్ధతులను, దృక్పథాలను కలిపినది లేదా అతికినది కాదు. వాస్తవానికి ఇది పరిశోధకుని లేదా విజ్ఞులను (knowers) జ్ఞాన పరిపూర్ణత వైపు నడిపిస్తుంది. ఇది మనిషిని, అతడి



పర్యావరణాన్ని అతడి శక్తి సామర్థ్యాలతో కలిపి ఆలోచిస్తుంది. అన్ని విజ్ఞాన కేంద్రాలు అన్ని రకాలుగాను మనిషి సంక్షేమం, ప్రగతి చుట్టూ చేరి ఉంటాయి. అందువల్ల ట్రాన్స్‌డిసిప్లినరీ పద్ధతి మానవీయమైన పరహితమైన శాస్త్రీయ అధ్యయనాలను లక్ష్యంగా పెట్టుకొంటుంది. పుట 23.

* భవిష్యత్తును గురించి రాసే రచయితలు చాలా మంది భవిష్యశాస్త్ర మూలాలను పాశ్చాత్య సంప్రదాయాలలో అన్వేషిస్తారు. వాస్తవానికి భవిష్యశాస్త్రం మానవ జాగృతి పుట్టిననాడు, తన పరిసరాలకు సంబంధించిన రహస్యాలను తెలుసుకోవాలని మనిషి చైతన్యం అన్వేషించుతున్నప్పటినుంచి మొదలైంది. ఆధునిక భారతీయ పునరుజ్జీవన ప్రవక్త అయిన శ్రీ అరవిందుల రచనలలో ఎక్కువగా భవిష్యవాద దర్శనాలు, లక్ష్యాలు కనిపిస్తాయి. నిజానికి భవిష్య మానవుడు, లేదా ఉత్తమ మానవుడు అనే భావనలు భవిష్య సంబంధమైన చింతన నుంచి ఉద్భవించినవే. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా భవిష్యశాస్త్రం జ్ఞాన సంబంధమైన అన్ని విషయాలకు ఆధారభూతమైన విషయం అయింది. ఇది నిర్దుష్టమైన, నూతనమైన పరిపూర్ణజ్ఞానంగా పరిణమిస్తుంది. పుట 25.

* భవిష్య చింతన ఆంగ్ల భాషలోనే కాకుండా జర్మను, ఫ్రెంచి భాషలలోను ఇంకా ప్రతి జాతీయ, అంతర్జాతీయ భాషలలోను ఉంది. ఈ సైన్స్ ఫిక్షన్‌లో ఇటలీ రచయితలు ఇప్పటికే భవిష్యవాద భావాలను సూచించారు. ప్రాచీన భాష అయిన సంస్కృతాన్ని చాలామంది భవిష్యద్దర్శనాలతో వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ భాష అయిన ఆంగ్లం అన్ని స్థాయిలలోను భిన్న భవిష్యత్తులను వృద్ధి చేసింది. దీనికి కారణం దీనిలోని సరళత, భిన్నత్వం, దేనినైనా స్వీకరించగలగడం, ఇతర అంతర్జాతీయ భాషలతో

ఈ భాషకున్న అంతస్సంబంధాలు. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడం వంటి ప్రాంతీయ భాషలన్నీ భవిష్య సంబంధమైన అనుశీలనాలు చెయ్యాలని ప్రయత్నిస్తున్నాయి. జాతీయ భాష అయిన హిందీ కూడా భవిష్యవాద ధోరణులను అభివృద్ధి చేయడంలో ముందంజ వేసింది. ప్రపంచవ్యాప్తంగా జాతీయ భాషలన్నీ భావాల ఏకీకరణవైపు వేగవంతంగా ప్రయాణిస్తున్నాయి. విజ్ఞానశాస్త్ర రంగంలో స్పష్టమైన ఆలోచనా ధోరణి ఉండడానికి కారణం దీనికి సార్వత్రికత, కేంద్రాభిముఖ స్వభావం ఉండడమే. మనిషికి, భవిష్యత్తులో అతడి పరిశిష్టులకు, ప్రపంచీకరణ ప్రక్రియకు సంబంధించిన సాధారణ అంశాలను ఒక ప్రత్యేక రంగానికి సంబంధించి చెప్పిన చింతనా పరునికి, రచయితకు ఈ ఖ్యాతి దక్కుతుంది. పుట 26.

* శ్రీ అరవిందులు తన గ్రంథం 'ది ఫ్యూచర్ పొయట్రీ'లో జేమ్స్ కజిన్స్ రాసిన 'న్యూ వేవ్ ఇన్ ఇంగ్లిష్ లిటరేచర్'ను ఉటంకిస్తూ తన సిద్ధాంతాన్ని మరింత ముందుకు తీసుకొని వెళ్ళారు. తన ఈ సిద్ధాంతాన్ని వారు 'మంత్ర ఇన్ పొయట్రీ' అన్నారు. కొన్ని సందర్భాలలో జేమ్స్ కజిన్స్ చేసిన విమర్శను ప్రశంసించారు. మరికొన్ని సందర్భాలలో అతడి విమర్శనాత్మకమైన ఆలోచనలను ఖండించారు. ఉదాహరణకు అస్థిరత్వం వెనుక స్థిరత్వ భావన, మానవాళిలో మౌలికంగా తనను మించిన దానికోసం ఉండే తపన ప్రతిబింబాన్ని గురించిన అభిప్రాయాలను శ్రీ అరవిందులు ప్రశంసించారు. మరొక సందర్భంలో సార్వత్రిక ఆత్మ, మనిషిలోని వ్యక్తిగత ఆత్మ, దైవిక ఆనందం, సృజనాత్మక ఆనందం మొదలగు వాటిని కజిన్స్ నిర్లక్ష్యం చేయడాన్ని గుర్తించారు. ఆత్మదర్శనంతో సంయోజనం చెందగల ప్రపంచ దర్శనం ఈ ప్రఖ్యాత కవి కవిత్వంలో లోపించిందని శ్రీ అరవిందుల



అభిప్రాయం. అందువల్లే రచయితలో ఆధ్యాత్మికాంశం ఉండాలని, ఆత్మను ఆంతరంగికంగా శోధించాలని, దాని అనంత శాశ్వత సంపదలను తెలుసుకొనే శక్తి ఉండాలని శ్రీ అరవిందులు నిర్దేశించారు. ఆత్మ యొక్క ఆంతరికోపకరణాలను ఉపయోగించి చూడగల, ఊహించగల, వినగల, ఆలోచించగల కవులను మొదటి శ్రేణి కవులుగా ఆయన గుర్తించారు. పుట 27.

* భవిష్యశాస్త్రంలో సుదూర లక్ష్యాలను గురించిన జ్ఞానం కన్న తక్షణ లక్ష్యాల జ్ఞానం భిన్నమైంది. భవిష్యశాస్త్రం భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను పూర్తిగా తెలుసుకొనలేకపోయినా వాటిని గురించి తెలుసుకొనడానికి ఎన్నో నైపుణ్యాలను ఉపయోగించింది. ఏది ఏమైనా భవిష్య జాగృతి ఉండడం అన్వేషకులకు వరం అయింది. ఇంటర్ డిసిప్లినరీ, మల్టి డిసిప్లినరీ జ్ఞానం ద్వారా భవిష్య సూచనలు (predictions) నిర్ధారించుకొనడానికి వీలయింది. ఈ సందర్భంగా భవిష్యవాదులు తెలిసిన, తెలియని భవిష్యత్తుల మధ్య తేడాను గుర్తించారు. అయితే తెలిసినదాని నుంచి తెలియని భవిష్యత్తులకు సంబంధించిన ఆధార రేఖలను గీయడం అంతకష్టం కాదు. ప్రాచీన భారతదేశంలోను, పురాతన సాహిత్యంలోను ఈ నైపుణ్యం ఉంది. ఆధునిక కాలంలో జాగృతి/చైతన్య తత్త్వంగా భవిష్యవాదం తగినన్ని ప్రయోజనాలు సాధించింది. కవిత్వంలో కవిదర్శనం నిరంతరం వర్తమాన సంఘటనలను దాటి భవిష్యత్తును చూస్తుంది. అందువల్లే భవిష్య కవిత్వాన్ని మంత్రంగా వివరించడం జరిగింది. పుట 29.

* కవులను తరగతులుగా వర్గీకరించడం కచ్చితంగా కుదరదు. శ్రీ అరవిందులు సామాన్య కవులు, గొప్ప కవులు, మహాకవులు అని

సూచించారు. వీరందరిలోనూ కవిత్వోద్వేగాలు ఏదో ఒక రకమైన దర్శనాలను కలిగిస్తాయి. సామాన్య కవులంటే మిగిలిన వారి కన్న తక్కువ కారని కాదు. వారు కూడా ఆనందాతిశయంలో ఉన్నప్పుడు గొప్ప కవులవుతారు. అయితే ఈ స్థితి నిరంతరం ఉండదు. అదేవిధంగా గొప్ప కవులలో కవితాత్మక దర్శనస్థితి ఉన్నతస్థితిలో ఉంటుంది. ఇది నిరంతరంగా, అవిచ్ఛిన్నంగా సాగుతూ ఉంటుంది. శ్రీ అరవిందులు తన భవిష్య కవిత్వంలో మహాకవులని చెప్పినవారి లక్షణాలను చెప్పడం కష్టం. ఉదాత్తకవులు కూడా మిగిలిన వారిలా జన్మసిద్ధ కవులు. మిగిలిన వారిలా వారూ ప్రతిభావంతులే. అయితే వారికున్న ప్రత్యేకత ఏమిటంటే ఆధ్యాత్మిక స్వభావానికి చెందిన నూతన దర్శనాలు, భావాలు వారికి కలుగుతాయి. పుట 30.

* భవిష్యవాదం శ్రీ అరవిందుల దృష్టిలో నూతన దృక్కోణాన్ని కలిగి ఉంది. మానవుని భవిష్య పరిణామ క్రమంలో భవిష్యత్తులను గురించి వివిధ పద్ధతులలో వివరించారు. కంటికి తెలిసినదంతా భవిష్యద్దర్శనాల మాధ్యమమే. భవిష్యకవులకు వచ్చే ప్రత్యేక భావాల నిర్దుష్టత విషయంలో ఇతరులకు వీరికి తేడా ఉంటుంది. అంటే వారు జరుగబోయే సంఘటనలను ముందుగానే చూస్తారు. ఇటువంటి కవులను రెండు రకాలుగా చెప్పవచ్చు. నిరంతరం ఉన్నత మానసిక స్థితిలో ఉండే కవులు కొత్త కొత్త భవిష్య దర్శనాలను పొందుతారు. అటువంటి కవులను శ్రీ అరవిందులు కవియోగులన్నారు. వేదకాలం నాటి ఋషులు కూడ తమ ఆంతరిక దర్శనాలు లేదా మూడోనేత్రం సహాయంతో భవిష్య సూచనలు చేశారు. ఈ కారణంగానే, వారు ప్రాచీన కాలంలో కూడా భవిష్యత్తును చూడగలిగారు. సాహిత్యంలోను, చాలావరకు కవిత్వంలోను మానవీయ



ప్రతిస్పందనలను మాత్రమే కాక బహుశాస్త్ర, సాంకేతిక విషయాలను కూడా తెలుసుకొనే అవకాశం శ్రీ అరవిందులకు కలిగింది. భవిష్యత్తుకు సంబంధించిన వారి భావాలకు జర్మను, ఇటాలియన్, ఫ్రెంచి భాషలు అతీతాలు కావు. అంతేకాక ఆధునిక యుగంలోని ఈ కవియోగి పరిపూర్ణతా (సమగ్రతా) వాదం దృష్ట్యా ఆధునిక చింతనకు నూతన మార్గదర్శకత్వాన్ని ఈయ గలిగాడు. ఇంతకుముందు సార్వకాలిక సంఘటనలను వివరించే మాధ్యమము మాత్రమే వాస్తవం. ఈ వర్గ కవుల్లో టాగూరు ముఖ్యుడు. 'విశ్వమానవ' భావనను ఆయన ప్రపంచానికందించాడు. పుట 32.

* భవిష్యత్తుని గురించి ఆలోచించడం కవి రెండో స్వభావం. కవి నిరంతరం దార్శనికమైన భావాలు, లక్ష్యాలు కలిగి ఉంటాడు. అతడు గుప్తంగా ప్రజల మనస్తత్వాన్ని నూతన లక్ష్యాలవైపు నడిపిస్తాడు. కవి గనుక ఉదాత్తుడైతే తన సమకాలీన నాగరికతను నూతన రూపాలలోనికి, పరిపూర్ణతలవైపు నడిపిస్తాడు. కవి ప్రజల సచేతన స్థాయిని పెంచి, జరుగుతున్న సంఘటనల పట్ల శ్రద్ధాసక్తులను పెంచుతాడు. ఇవన్నీ కూడా మానవ స్వభావాన్ని అన్ని కోణాల నుంచి, దృక్పథాలనుంచి నిర్దుష్టం చేయడానికి ఉద్దేశింపబడినవి. భవిష్యకవిని గురించి నిర్దేశమేమీ లేదు; వాస్తవానికి కవులందరూ, వారి కల్పనాశక్తి భవిష్యత్తులలోనికి వెళుతూ, అజ్ఞాత భవిష్యత్తులలోకి కోరుకోదగిన గమ్యాలవైపు సాగిపోతుంది. ఉపనిషత్కాలం నాటి కవియోగులు అన్ని అర్హతలతో సమగ్రమైన పరిపూర్ణత కలిగి ఉన్నారు. పుట 33.

* శ్రీ అరవిందుల అభిప్రాయంలో స్వభావాలలో, అభివ్యక్తులలో భిన్నంగా ఉండే కవులున్నారు. వారి లయాత్మక ఉద్వేగాలు, ప్రాపంచిక దర్శనాలు అదేవిధంగా భిన్నంగా ఉంటాయి. కొందరు కవులు లయ, ఛందస్సు

లేకపోయినా, గుణాత్మకమైన ఇతివృత్తాలపై శ్రద్ధ చూపుతారు. వారు వచన పద్య కవితల్లో వైతాళికులు. శ్రీ అరవిందులే ఈ వర్గానికి చెందిన కవులలోనివారు. ఆయన తన 'కలెక్టెడ్ పోయమ్స్'లో అయిదు వేల పంక్తులకు పైగా కవితలు రాశారు. తమ భావాలను సమకాలికంగా వివిధ శాస్త్ర విషయాలతో కలిపి వ్యక్తం చేసిన శాస్త్రీయ చింతనాపరులు ఉన్నారు. ఇటువంటి కవులు శాస్త్రాన్ని, ఆధ్యాత్మికతను మేళవించే లక్ష్యంతో ఉంటారు. ఎక్కువగా శాస్త్రీయ మూలాలపై ఆధారపడే కవులు తాము చెప్పే కవిత్వాన్ని కూడా శాస్త్రీయ దర్శనంలానే చెబుతారు కాని, ప్రవక్త దర్శనంలా చెప్పరు. శ్రీ అరవిందులు అన్నిటిలోనూ ప్రవక్త వంటి మేధావి కనుక వచన కవిత్వం రాశారు. ఆంతరిక దర్శన మార్గాన్ని, మనిషిలోలోపలి ఆత్మభావాలను ఆయన పట్టుకొన్నారు. జీవశక్తి ధైర్యాన్ని, భవిష్యసృష్టిని ఆయన కవిత్వం లక్ష్యం చేసుకొంది. ఈ రకంగా భవిష్యకవులలో పలు రకాలకు చెందిన ఇతర కవులను మనం చూస్తాం. భవిష్యకవి అంటే కేవలం భవిష్యత్తును ఊహించేవాడే కాదు, వర్తమాన సంఘటనలను భవిష్య దర్శనంలోకి తీసుకువెళ్ళి మనిషి సహజ చైతన్యాన్ని ఉన్నతస్థితికి చేర్చేవాడు. కొందరు కవులు ఉద్వేగాలకు, మరికొందరు మేధస్సుకు, కొందరు సహజజ్ఞానానికి ప్రాధాన్యమిస్తారు. ఇన్ని రకాల కవిత్వాన్ని శ్రీ అరవిందులు చాలా బాగా వివరించారు. పుట 34.

* ప్రతి మనిషికి పరిణామ క్రమం పట్ల, ఎదుగుదల పట్ల స్వభావ సిద్ధమైన కాంక్ష ఉంటుంది. దీనికి కారణం మనిషికి అంతర్గత సచేతన ఉండడమే. దీనివల్లే సృష్టిలోని మిగిలిన జీవుల కన్న అతడు భిన్నంగా ఉన్నాడు.



అతడి స్వభావంలో ఉన్న ఈ నిర్దిష్ట లక్షణం వల్లే అత్యున్నత పరిపూర్ణతతో కూడిన ఉన్నత జీవితాన్ని అతడు ఆకాంక్షిస్తాడు. దీనిలో భౌతిక, ప్రాణిక, మానసిక, ఆధ్యాత్మిక దృక్కోణాలన్నీ ఉంటాయి. భవిష్య కవి అంటే భవిష్యత్తు మీద మాత్రమే రాసేవాడు, భవిష్యత్తును గురించి ఆలోచించేవాడు మాత్రమే కాదు. అతడు భవిష్యత్తులో జీవిస్తూ, ఆశలు పెంచుకొనేవాడు. ఈ ప్రక్రియ దానంతటదే మనిషి ఉన్నత మానవుడిగా రూపొందడానికి తోడ్పడుతుంది. మనం ప్రతిసారీ కవి అని ఎందుకంటున్నామంటే – ప్రతి కవీ మానవ అనుభూతులను కలిగిన మనిషి కనుక. అదేవిధంగా భవిష్య మానవుడు కేవలం భవిష్య కవిత్వానికే సంబంధించి ఉండనవసరం లేదు. అతడు కవిత్వ పరిమితిని దాటి, అనుభూతి, ఆలోచన, జీవనాలలో ఉన్నతస్థితికి చేరవచ్చు. అందువల్ల అతడి పరిధి అపరిమితం. భవిష్యత్తుకు అనుగుణమైన ఈ ఎదుగుదల వాస్తవానికి అతడి చేతనాత్మక అస్తిత్వంలో భాగమే. పుట 34.

* ఈనాడు విజ్ఞానం విస్తృతం కావడం, వివిధ విషయాలలో జ్ఞాన పరిధులు పెరగడం వల్ల, భవిష్యవాద చింతన పెరిగిపోయింది. దీనికి పర్యావరణ పరిస్థితులు కాదు, మల్టిడిసిప్లినరి దృక్పథాలు ముఖ్యం. మనిషికున్న సామర్థ్యాలు, అతడికి సహజంగా ఉన్న ఆంతరిక దృష్టి, చైతన్యం కూడా కవిత్వంలో లోచూపుకు (insight) దోహదం చేస్తాయి. వీటన్నిటినీ మించి నూతన కవిత్వానికి కవి ఆకాంక్ష, దైవికమైన కృప ముఖ్యమైన ఆధారాలు. శ్రీ అరవిందుల వంటి కవి యోగి తన పరిణామక్రమ సిద్ధాంతాన్ని సంపూర్ణ పరిపూర్ణతగా వ్యాఖ్యానించారు. శ్రీ అరవిందుల అభిప్రాయంలో

భవిష్యశాస్త్రం ఇంక శాస్త్రీయమైన అభ్యాసం కాదు. ఇది మార్మిక పరిపూర్ణత హోదాను సాధించింది. పుట 39.

* మహాభారతంలోని అన్ని కథలలోను, బృహదారణ్యకోపనిషత్తులోను భవిష్య వాదం ఉందని భగవద్గీతకు వ్యాఖ్యానం చెప్పిన పండితులందరూ వివరించారు. చింతనాపరులందరూ అజ్ఞాత భవిష్యత్తులలోనికి వెళ్ళి సంఘటనలను ఆధ్యాత్మిక పద్ధతిలో వివరించే ప్రయత్నం చేశారు. వారి వివరణలకు చైతన్యం, ఆత్మ చైతన్యం ఆధారంగా ఏర్పడింది. ఈ కారణంగానే గీతలో భవిష్య సంబంధ ఆలోచనలో ఈనాడు మనిషి ఉన్నత మానవుడు (superiorman or superman) స్థాయిని కావాలనే స్థితిలో ఉన్నాడు. సచేతన ఆవిష్కరణతో భవిష్యశాస్త్రం శ్రీ అరవిందులలో పరిణామ క్రమ ఆరోహణను పొందింది. అందువల్ల ఇప్పుడిప్పుడే రూపొందుతున్న ధోరణిగా దీనికి భవిష్య పరిపూర్ణత సాధించడంలో పరిధి అపరిమితంగా ఉంది. అన్నీ మానవ పరిణామ క్రమం పైన, అతడి ఆకాంక్షా పూరిత సచేతనపైన ఆధారపడి ఉంటాయి. పుట 40.

* పరిణామక్రమం, భవిష్యశాస్త్రం రెండూ చాలావరకు కలిసే ఉంటాయి. పరిణామ క్రమం భవిష్యత్తులోనికి ఎదిగే క్రమ ప్రక్రియ. పరిణామక్రమం సచేతన చర్య. సమకాలీన కవిత్వంలో వచ్చేవన్నీ సృజనాత్మకమైనవే. ఆత్మ దీప్త సచేతనను గుర్తించడమే మార్మిక స్వభావం గల దర్శనం. శ్రీ అరవిందులు తన భవిష్య కవిత్వంలో మనిషి సాధించగలిగే ఎన్నో లక్ష్యాలను సూచించారు. భవిష్యవాదం నూతన సాహస కార్యం. మనిషిలో నూతన సచేతనావిర్భావంతో, చివరికి శాస్త్రీయమైన భావి సూచనలను కూడా సహజ



జ్ఞాన ప్రేరణతో చెప్పడం జరుగుతోంది. భవిష్యవాద ఆలోచనతో పుట్టే ప్రేరణలన్నీ అన్ని రకాల జ్ఞానమూ ఉన్నత శక్తుల నుంచే వస్తుంది కనుక అజ్ఞాతం నుంచి జ్ఞాతం వైపు వెళతాయి అందువలనే మనం అధి మానసిక వ్యక్తీకరణ (supramental manifestation) యుగంలో ఉన్నామని చెబుతాం. పుట 45.

❖ ❖ ❖